కొనసాగుతున్న సీతారాముల బ్రహ్మోత్సవాలు

శామీర్‌పేట, మార్చి 28, ప్రభాతవార్త:
లక్ష్మాపూర్‌లోని శ్రీరాములగుట్ట ఆలయంలో శనివారం సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. మూడుచింతలపల్లి మున్సిపాల్టీపరిధిలోని లక్ష్మాపూర్ శ్రీరాములగుట్ట ఆలయం వద్ద శ్రీరామనవమిని పురస్కరించుకుని బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటీ వారు నిర్వహిస్తున్నారు. దీనిలోభాగంగానే శనివారం ఆలయప్రాంగణంలో యజ్ఞహోమాలు, సామూహిక శ్రీసత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. పూజాకార్యక్రమాలను వేదపండితులు నాగరాజు, సందీప్‌శర్మ, ఆదిత్యశర్మలు మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. లగిశెట్టి మాధవిరాంప్రసాద్ దంపతుల సహకారంతో అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పూజలుచేశారు. కార్యక్రమంలో స్థానికకౌన్సిలర్లు కటికెల శ్రీవాణివైద్యనాథ్, చిన్నలచ్చ సరితశ్రీనివాస్‌గౌడ్, ఆలయకమిటీ చైర్మన్ చిత్తయ్యగౌడ్, వైస్‌చైర్మన్ ఎం.సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి సింగం పవన్‌కుమార్, సంయుక్తకార్యదర్శి తోట పరమేశ్, మాజీసర్పంచి కటికెల శ్యామల, నాయకులు బండి జగన్నాథం, బండెల ప్రభాకర్, చాడ శావుకారి, గౌటె శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

అనంతపద్మనాభస్వామి రాజగోపురానికి శ్రీకారం

కొత్తూరు, మార్చి 28, ప్రభాతవార్త:
కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో ఉన్న స్వయంభూ శ్రీఅనంతపద్మనాభస్వామి దేవాలయం అభివృద్ధిదిశగా మరో కీలక అడుగుపడింది. ఆలయ మహిమను చాటిచెప్పేలా నిర్మించనున్న నూతన రాజగోపురానికి శనివారం భూమిపూజ కార్యక్రమం అత్యంతవైభవంగా జరిగింది. ఆలయకమిటీ చైర్మన్ బెజవాడ అనితరెడ్డి ఆధ్వర్యంలో, దాతలసహకారంతో సుమారు రూ.75లక్షల వ్యయంతో ఈ రాజగోపుర నిర్మాణ పనులకు శ్రీకారంచుట్టారు. ఈ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్‌రెడ్డి హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. గ్రామప్రజల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధిచేసి భక్తులకు సౌకర్యాలు మెరుగుపరచాలని నిర్వాహకులు తెలిపారు. రాజగోపుర నిర్మాణం పూర్తయిన తరువాత ఈదేవాలయం ప్రాంతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా మరింతగుర్తింపు పొందనుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ ఆలయ రాజగోపురం నిర్మాణంలో సీడి తాండ సర్పంచి గబ్రు చౌహాన్, పెంజర్ల సర్పంచి జగన్, మాజీసర్పంచి అంబటి ప్రభాకర్, మామిడి విక్రంరెడ్డి, సిద్ధార్థరెడ్డి తదితరులు నిర్మాణపనులకు తమమద్దతును తెలియజేశారు. అలాగే గ్రామ ప్రముఖులు, ఆలయకమిటీ సభ్యులు, ఉపసర్పంచులు, వార్డ్‌సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ధాన్యం సేకరణలో లక్ష్యాలు అధిగమించాలి

-అదనపు కలెక్టర్ రాజేశ్వరి

వికారాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:
రబీసీజన్‌కు సంబంధించి ధాన్య సేకరణలో లక్ష్యాలను అధిగమించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేటులోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో రబీ సీజన్‌కు సంబంధించి ధాన్యంసేకరణకై సంబంధిత అధికారులతో కార్యాచరణప్రణాళికపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రబీసీజన్‌కు సంబంధించి ధాన్య సేకరణకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. రబీ ధాన్య సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందికలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. జిల్లాలోని 129వరి సేకరణ కేంద్రాలను సంబంధిత అధికారులు సందర్శించి మౌలిక సదుపాయాల కల్పనకై చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వివిధ ఏజెన్సీల ద్వారా లక్ష మెట్రిక్ టన్నుల దొడ్డురకం వరి, పదివేల మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యాన్ని సేకరించే దిశగా అధికారులు పనిచేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రాములునాయక్, జిల్లా అదనపు జిల్లా పౌరసరఫరాల అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్‌కృష్ణ, జిల్లా రవాణా అధికారి వెంకట్‌రెడ్డి, డిసిఎంఎస్ బిజినెస్ మేనేజర్ వెంకటరమణారెడ్డి, డిప్యూటీ డిఆర్డిఏ నరసింహులు, రవాణా కాంట్రాక్టర్లు, సంబంధితశాఖల అధికారులు పాల్గొన్నారు.

నిజాయితీని చాటుకున్న అంబులెన్స్ సిబ్బంది

శామీర్‌పేట, మార్చి 28, ప్రభాతవార్త:
రోడ్డుప్రమాదంలో ఓయువకుడు తీవ్రగాయాలకు గురికాగా సమాచారం అందుకున్న 108(కీసర) వాహనసిబ్బంది చేరుకుని వెంటనే అతన్ని చికిత్సనిమిత్తం హాస్పిటల్‌కు తరలించి అతని మెడపై ఉన్న విలువైన బంగారు గొలుసును, సెల్‌ఫోన్‌ను అతని కుటుంబసభ్యులకు అందజేసి తమ నిజాయితీని 108సిబ్బంది చాటుకున్నారు. శామీర్‌పేట మండలంలోని తూంకుంట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్ అదుపుతప్పి కింద పడటంతో ఓ యువకునికి తీవ్రగాయాలు అయ్యాయి. శనివారం తూంకుంట పరిధిలో ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. ఆ వెంటనే 108అంబులెన్స్‌కు సమాచారం అందించగ ఆ వెంటనే సంఘటన స్థలంకు చేరుకుని చికిత్సల నిమిత్తం హాస్పిటల్‌కు ఆ యువకున్ని తరలించినట్లు వారు తెలిపారు. తూంకుంట నుంచి శామీర్‌పేట వైపునకు బైక్ వెళ్తుండగ అదుపుతప్పి కిందపడటంతో బైక్ నడుపుతున్న యువకుని తలకు బలమైన గాయాలు కావటంతో స్పృహకోల్పోయి ఉండగా, సమాచారం అందుకున్న 108అంబులెన్స్ సిబ్బంది చేరుకుని అత్యవసర వైద్యం అందించి నగరంలోని హాస్పిటల్‌కు తరలించారు. తీవ్రగాయాలకు గురైన వ్యక్తి వద్ద ఉన్న రెండుతులాల బంగారు గొలుసును, మొబైల్ ఫోన్‌ను వారు బాధిత కుటుంబ సభ్యులకు 108సిబ్బంది సమాచారం అందించి వాటిని అందజేసి నిజాయితీని చాటుకున్నారు. 108వాహన సిబ్బంది పైలెట్ రవికి, వరప్రసాద్‌లకు ఈసందర్భంగా బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

బంగారు గొలుసు, సెల్‌ఫోన్‌ను బాధిత కుటుంబసభ్యులకు అప్పగించిన 108సిబ్బంది దృశ్యం

మైన్స్ అధికారుల కొరడా

పట్టుబడ్డ ల్యాటరైట్ టిప్పర్లు

-ల్యాటరైట్‌ను తరలిస్తున్న మూడు టిప్పర్లు పట్టివేత

-రూ.139,380 జరిమాన

వార్త ప్రభావం

పెద్దేముల్, మార్చి 28, ప్రభాతవార్త:
అక్రమంగా ల్యాటరైట్‌ను తరలిస్తున్న టిప్పర్ వాహనాలపై మైన్స్, పోలీసులు అధికారులు కొరడా ఝులిపించారు. అనుమతులు లేకుండా అక్రమంగా ల్యాటరైట్‌ను ఓంలనాయక్‌తాండా నుంచి కర్ణాటకకు తరలిస్తుండగా మైన్స్ అధికారులు పట్టుకొని భారీ జరిమాన విధించారు. ప్రభుత్వ సిరులు పరాయి పాలు అనే వార్త కథనానికి స్పందించిన మైన్స్, పోలీసు అధికారులు దాడులుచేసి ఒక్కో టిప్పరుకు రూ.46,460 చొప్పున మూడు టిప్పర్లకు రూ.139,380 జరిమాన విధించారు. ఈ సందర్భంగా మైన్స్ డిప్యూటీ డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ అనుమతులు లేకుండా ల్యాటరైట్‌ను తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అత్యంత వైభవంగా శ్రీరాముని పట్టాభిషేకం

-ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు

-పాల్గొన్న శామీర్‌పేట మండల తహసీల్దార్ సుచరిత

శ్రీరాముని పట్టాభిషేకం కార్యక్రమం జరిగిన దృశ్యం

శామీర్‌పేట, మార్చి 28, ప్రభాతవార్త
దేవరయాంజాల్‌లోని రామాలయంలో శ్రీరాముని పట్టాభిషేకం కార్యక్రమం శనివారం అత్యంత వైభవంగా ఘనంగా జరిగింది. ఈ రామాలయంలో శ్రీరామనవమిని పురస్కరించుకుని ప్రతిఏటా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దేవరయాంజాల్‌లోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం పూర్వకట్టడాలతో ఉండి భక్తులను ఆకట్టుకుంటూ చారిత్రాత్మకంగా నిలుస్తుంది. మల్కాజ్‌గిరి నగర మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శామీర్‌పేట డివిజన్‌పరిధిలోని దేవరయాంజాల్‌లోని రామాలయంలో సీతారాముల బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. దీనిలోభాగంగానే శుక్రవారం శ్రీరామనవమిని పురస్కరించుకుని సీతారామచంద్రస్వామిల కల్యాణోత్సవం కన్నులపండువగా ఘనంగా నిర్వహించిన సంగతి విదితమే. ఇక శనివారం రామాలయంలో శ్రీరాముని పట్టాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు. దాతల సహకారంతో అర్చకులు కందాళ సీతారామచార్యులు, ఇతర అర్చకుల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. సీతారాముల కల్యాణోత్సవాన్ని వేదపండితులు శుక్రవారం ఘనంగా నిర్వహించగా, శనివారం శ్రీరాముని పట్టాభిషేకం కార్యక్రమాన్ని కన్నులపండువగా వేదపండితులు ప్రత్యేక పూజలు చేసి ఘనంగా నిర్వహించారు. ప్రొద్దుటూరి వెంకట నారాయణరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేసి శ్రీరాముని పట్టాభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల తహసీల్దార్ సుచరిత పాల్గొని సీతారాములను దర్శించుకుని ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమానికి బ్రహ్మోత్సవాలకు సహకరిస్తున్న దాతలు రామాలయ మాజీ చైర్మన్‌లు దాసరి గోపాల్‌రెడ్డి, పెండెం లక్ష్మినారాయణ, పన్నాల వీరారెడ్డి, పన్నాల సుదాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి నాలిక యాదగిరి, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, భక్తులు చింతల శ్రీనివాస్‌రెడ్డి, జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్, నాయకులు మద్దుల శ్రీనివాస్‌రెడ్డి, బర్రెంకబావి కిషోర్‌సాయిరెడ్డి, విష్ణువర్దన్‌రెడ్డి, గ్రామ మాజీ సర్పంచు ఇ.శ్రీనివాస్(గోల్డ్), మాజీ ఎంపిటిసి వి.సునీత, మాజీ ప్రజాప్రతినిధులు, ధర్మకర్తలు, వివిధ పార్టీల నాయకులు భక్తులు పి.ధర్మారెడ్డి, వి,మురళీగౌడ్, ఎం.సాయికుమార్, పి.బాల్‌రెడ్డి, పి.కొండల్‌రెడ్డి, బి.జంగారెడ్డి, పి.నవపాల్‌రెడ్డి, తిరుపతి శంకర్‌గౌడ్, సింగం డాక్టర్ రామారావు, పి.నర్సింహ్మారెడ్డి, పి.సుదాకర్‌రెడ్డి, ఎం.బాలయ్య, బి.అనంతరెడ్డి, కె.రాంరెడ్డి, బి.శ్రీనివాస్, బి.పట్టాబిరెడ్డి, పి.రాంరెడ్డి, పి.నాగులు, పి.నితిన్‌రెడ్డి, పి.శ్రీపాల్‌రెడ్డి, బి.నరేందర్ రెడ్డి, కె.వినోద్, ఆర్.నాగరాజుగౌడ్, ఎన్.రాంచందర్‌గౌడ్, డి.రాజ్‌మోహన్, ఆలె గంగాధర్, ఆకుల ఉమాపతి, పలువురు భక్తులు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరంలాగానే కల్యాణం రోజున మామిడిపల్లి మధుసూదన్‌రావు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.

గ్యాస్, పెట్రోల్‌కు కొరత లేదు

-కలెక్టర్ సి.నారాయణరెడ్డి

రంగారెడ్డి ప్రతినిధి, మార్చి 28, ప్రభాతవార్త:
జిల్లాలో వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్‌కు ఎలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి స్పష్టం చేశారు. ప్రజలు అనవసర ఆందోళనకు గురికావద్దని సూచించారు. సరఫరా వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీసమావేశమందిరంలో సివిల్ సప్లై అధికారులు, గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోల్ బంకుల నిర్వాహకులతో నిర్వహించిన సమీక్షాసమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో గ్యాస్‌సరఫరాకు ఎటువంటి కొరతలేదని, తగినంత నిల్వలు ఉన్నాయని పేర్కొన్నారు. అవసరం లేకుండా తరచూ గ్యాస్ బుకింగ్‌లు చేయవద్దని, అలాచేస్తే సరఫరా వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతుందని చెప్పారు. బుకింగ్‌చేసిన వినియోగదారులకు సిలిండర్లు ఇంటివద్దకే అందజేస్తామని తెలిపారు. గ్యాస్ ఏజెన్సీలు, గోదాములవద్దకు వెళ్లి వేచి ఉండవద్దని సూచించారు. పెట్రోల్, డీజిల్ నిల్వలు కూడా సమృద్ధిగా ఉన్నాయని, బంకులవద్ద బారులుతీరడం, అధికంగా కొనుగోలుచేసి ఇళ్లలో నిల్వచేసుకోవడం మానుకోవాలని హెచ్చరించారు. అలాచేయడం ప్రమాదకరమని తెలిపారు. అవసరానికి మాత్రమే ఇంధనం తీసుకోవాలని సూచించారు. పెట్రోల్‌బంకులు వాహనాలకు మాత్రమే ఇంధనం నింపాలని, క్యాన్లు, బాటిళ్లలో ఇవ్వకూడదని ఆదేశించారు. స్కూల్, ఆసుపత్రుల వంటి అత్యవసర సేవల వాహనాలకు సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని చెప్పారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ సరఫరా నిరంతరంగా కొనసాగుతున్నందున ప్రజలు వదంతులను నమ్మకుండా ప్రశాంతంగా ఉండాలని కలెక్టర్ నారాయణరెడ్డి కోరారు. సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, సివిల్ సప్లై అధికారి వనజాత, ఇతర అధికారులు, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు, పెట్రోల్ బంకుల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

చేనేత, వస్త్ర సాంకేతికతలో ప్రత్యేక కోర్సులు

-అర్హులైనవారు దరఖాస్తులు చేసుకోవాలి

-మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 28, ప్రభాతవార్త:
హైదరాబాద్‌లోని కొండా లక్ష్మణ్‌బాపూజీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ డిప్లొమా-స్థాయి విద్యకు ప్రాధాన్యతను ఇస్తూ చేనేత-వస్త్ర సాంకేతికతలో ప్రత్యేకకోర్సులను అందజేస్తుందని, అర్హులైనవారు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని మేడ్చల్‌జిల్లా కలెక్టర్ మనుచౌదరి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేనేత జౌళిశాఖ పరిపాలనా నియంత్రణలోనడుస్తున్న కెఎల్‌బిలో డిప్లొమాకోర్సులలో 2026-2027 విద్యాసంవత్సరానికి ప్రవేశాలకు మొదటి సంవత్సరానికిగాను అభ్యర్థులు పదవతరగతి లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా కలిగి ఉండాలన్నారు. ప్రవేశాల ప్రక్రియలో ప్రభుత్వం రిజర్వేషన్ విధానాన్ని అనుసరిస్తుందన్నారు. అభ్యర్థులవయస్సు గరిష్ఠంగా 23సంవత్సరాలు ఉండాలని, ఎస్సీ,ఎస్టీల గరిష్ఠవయస్సు 25సంవత్సరాలు ఉండాలన్నారు. ఇది 2026-27 విద్యాసంవత్సరం జూలై 16వ తేదీనాటికి వర్తిస్తుందన్నారు. సిబిఎస్‌ఇ ఇతర విద్యాబోర్డులు 10వతరగతి పరీక్షలకు గ్రేడింగ్‌విధానాన్ని అమలు చేస్తున్నందున అభ్యర్థులు తమ మార్కుల ధృవీకరణ పత్రాలను సిబిఎస్‌ఇ లేదా సంబంధితబోర్డు దరఖాస్తుతో సమర్పించాలన్నారు. మెరిట్ జాబితా 10వతరగతి మార్కుల ఆధారంగా మాత్రమే ఎంపిక చేయబడుతారన్నారు. అంతేకాకుండా గణితం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం విషయాలతో 10+2 ఉత్తీర్ణులైన అభ్యర్థులకు 2వ సంవత్సరంలో (లేటరల్ ఎంట్రీ) ప్రవేశం కల్పిస్తారని, కోర్సులో చేరిన ప్రతి విద్యార్థికి మూడు సంవత్సరాల పాటు నెలకు 2,500 రూపాయలు స్టైఫండ్ తెలంగాణ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ సదవకాశాన్ని అర్హులైనవారు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచించారు.

ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేలా పాలన చేయాలి

-జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

శిక్షణకార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:
ఆదర్శ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దే దిశగా ప్రజాప్రతినిధులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సూచించారు. మున్సిపల్ పరిధిలోని మద్గుల్‌చిట్టంపల్లి డిపిఆర్సి భవనంలో నూతనంగా ఎన్నికైన గ్రామసర్పంచులకు 5రోజుల పాటు శిక్షణాకార్యక్రమం నిర్వహించారు. శనివారం శిక్షణ ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామపంచాయతీల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర అతికీలకమైనదన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమ పథకాలు ప్రజలకు చేరవేసే బాధ్యత ప్రజాప్రతినిధులదేనని కలెక్టర్ అన్నారు. పంచాయతీరాజ్ చట్టాన్ని పకడ్బందీగా అమలుచేస్తూ గ్రామ పంచాయతీల ఆర్థిక బలోపేతానికి కృషిచేయాలి అన్నారు. ఇంటిపన్నులు, వ్యాపార దుకాణాల పన్నులతోపాటు ఇతర ఆదాయవనరులను సమకూర్చుకుంటూ గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలని సర్పంచులకు సూచించారు. గ్రామపంచాయతీ ఆర్థికవనరులను పెంపొందించుకున్నట్లయితే సిసిరోడ్లు, పారిశుధ్య పనులు, నీటి సమస్య లేకుండా చేయవచ్చునని కలెక్టర్ తెలిపారు. వివిజిరాంజీ (జాతీయ ఉపాధిహామీ)ద్వారా అంగన్‌వాడీ, గ్రామపంచాయతీలలో ఉన్న సమస్యలుకూడా పరిష్కరించుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో నీటిసమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఎక్కడైనా నీటిసమస్య ఉంటే మోటార్లను మంజూరుచేసి నీటిసమస్య రాకుండా చూస్తామని, మిషన్‌భగీరథ పనుల నిమిత్తం రవాణా సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాల్లో సామాజిక కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. బాల్య వివాహాలు, సామాజిక రుగ్మతలు, రోడ్ల ప్రమాదాలు వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రజాప్రతినిధులు పాఠశాలలు, అంగన్ వాడీల నిర్వహణను బాధ్యతగా తీసుకొని పాఠశాలల్లో డ్రాప్‌అవుట్‌ను తగ్గించే విధంగా చూడాలని, అంగన్‌వాడీలో పోషకాహారం అందేలాగా తరచుగా పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ సర్పంచులకు సూచించారు. ప్రజాపాలన ప్రగతిపాలన అమలు కార్యక్రమంలోభాగంగా ఏప్రిల్ 2వ తేదీన తప్పనిసరిగా ప్రతిగ్రామంలో గ్రామసభలు నిర్వహించాలని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం 6గ్యారంటీలలోభాగంగా అందరి సహకారం తీసుకొని ప్రజా సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామ పంచాయతీ సమావేశాలు నిర్వహించే క్రమంలో లేఅవుట్లు, భవన నిర్మాణ అనుమతులు తదితర అంశాలపై చర్చించి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ ఉండాలని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతులమీదుగా సర్పంచులకు శిక్షణ ధృవీకరణపత్రాలు అందించారు.

ఈ కార్యక్రమంలో జడ్పి సిఈవో సుధీర్, డిపిఓ జయసుధ, శిక్షణ కార్యక్రమ మాస్టర్ ట్రైనీలు (ఎంపిడివోలు) వినయ్ కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలు సజావుగా నిర్వహించాలి...

-జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

పదవ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులకు సూచించారు. శనివారం పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని పరీక్షాకేంద్రాన్ని ఆకస్మికంగా పర్యటించి పరీక్షనిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం చీఫ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో డ్యూటీ రిజిస్టర్, ప్రశ్నాపత్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరుశాతం అదేవిధంగా మెడికల్ సిబ్బంది గురించి ఆరాతీసి అక్కడ ఉన్న మందులను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షల్లో మాల్‌ప్రాక్టీస్ జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్షాకేంద్రాల్లో మంచినీటి సదుపాయంతోపాటు మందులను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కలెక్టర్‌తోపాటు జిల్లా విద్యాధికారిణి రేణుకాదేవి, చీఫ్ సూపరింటెండెంట్ రాజు తదితరులు ఉన్నారు.

కుల వివక్షకు యువకుడు బలి

మోమిన్‌పేట్, మార్చి 28, ప్రభాతవార్త:
సమాజంలో ఇంకా కులవివక్షత ఎంతలోతుగా పేరుకుపోయిందో చూపించే విషాదఘటన ఇది. తల్లిదండ్రులను భయపెట్టించడానికి సెల్‌టవర్ ఎక్కి చనిపోతున్నానని చివరికి ప్రాణాలుపోయి మృతిచెందిన సంఘటన మోమిన్‌పేట్ మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు, మోమిన్‌పేట్ మండలం కేసారం గ్రామానికి చెందిన కావలి నాగరాజు (38) తండ్రి కావలి యాదయ్య, అతను ఒక దళితయువతిని వివాహం చేసుకున్నాడనే కారణంతో తండ్రి ఆస్తి ఇవ్వకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన నాగరాజు స్వగ్రామంలో ఉన్న సెల్‌ఫోన్ టవర్‌పై నుండి దూకి ప్రాణాలు కోల్పోయాడు. కేసారం గ్రామం ముదిరాజ్ వర్గానికి చెందిన కావలి నరేందర్ అలియాస్ నాగరాజు శ్రీకాకుళం జిల్లాకు చెందిన దళితయువతిని ఆరుసంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులకు ఇద్దరు మగపిల్లలు కూడా ఉన్నారు. అయితే కులాంతరవివాహాన్ని అంగీకరించని తండ్రి యాదయ్య ఇంటిస్థలం, సుమారు 15గుంటల వ్యవసాయభూమిలో వాటా ఇవ్వడానికి నిరాకరించాడు. ఇటీవల ఆభూమిని ఇతరులకు అమ్మేందుకు తండ్రి ప్రయత్నిస్తున్నాడని తెలుసుకున్న నరేందర్ తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. ఈనేపథ్యంలో శనివారం ఉదయం కేసారంగ్రామ సమీపంలోని సెల్‌టవర్ ఎక్కి, కేబుల్‌వైర్‌లను మెడకుచుట్టుకొని దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మరణానికిముందు గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచి, ఉపసర్పంచులకు లేఖరాసి, తనకు సంబంధించిన ఆస్తిని గ్రామంలో ఎవరూ కొనుగోలు చేయవద్దని విజ్ఞప్తిచేసినట్లు సమాచారం. ఈఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. ఇలాంటి సంఘటనలు సమాజం ఎంత ముందుకు వెళ్లినా, మనసులు మాత్రం ఇంకా కుల కట్టుబాట్లలోనే బంధించబడి ఉన్నాయనే చేదు నిజాన్ని బహిర్గతం చేస్తున్నాయి. ప్రేమించి పెళ్లి చేసుకున్న కొడుకును అంగీకరించలేని తల్లిదండ్రుల మనస్తత్వం, ఒక కుటుంబాన్ని నాశనం చేయడమేకాకుండా ఇద్దరుచిన్నారులకు తండ్రిలేకుండా చేసింది. ఇలాంటి వివక్షను అరికట్టేందుకు కఠినచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు డిమాండ్ చేశారు. చివరికి మోమిన్‌పేట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ భరత్‌భూషణ్ తెలిపారు.

తండ్రిని హతమార్చిన తనయుడు

-కుటుంబ కలహాలే కారణం

పెద్దేముల్, మార్చి 28, ప్రభాతవార్త:
కుటుంబ కలహాలతో కన్నతండ్రిని సొంతతనయుడు హత్యచేసిన సంఘటన వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం బాయిమీదితాండాలో చోటుచేసుకుంది. తాండూరు రూరల్ సిఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బాయిమీదితాండాకు చెందిన లోక్యానాయక్ (50) బిక్కిబాయి దంపతులకు ముగ్గురుసంతానం, లోక్యానాయక్ మద్యానికి బానిసై తరచుగా తన భార్యను, చిన్నకుమార్తెను వేధించేవాడు. ఈక్రమంలో ఈనెల 27న ఉదయం లోక్యానాయక్ తనభార్యను, ఇంట్లోనే ఉంటున్న చిన్నకుమార్తెను కొట్టాడు. బాధితురాలు బిక్కిబాయి వెంటనే హైద్రాబాద్‌లో ఆటో నడుపుకుంటూ జీవిస్తున్న తన కుమారుడు రాథోడ్ సునిల్‌నాయక్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. స్వగ్రామానికి చేరుకున్న సునిల్‌నాయక్ తనతల్లి, చెల్లెలిని వేధిస్తున్న విషయంలో తండ్రితో గొడవపడ్డాడు. మాటకుమాట పెరగడంతో ఆవేశానికి లోనైన సునిల్‌నాయక్ ఇంట్లో ఉన్న గొడ్డలితో తండ్రి మెడ, దవడ, తలవెనుక భాగంలో బలంగాకొట్టాడు. దీంతో లోక్యానాయక్ రక్తపుమడుగులో కొట్టుమిట్టాడుతూ అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్‌రెడ్డి, ఎస్ఐ ప్రశాంత్‌వర్ధన్ సంఘటనాస్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. నిందితుడు సునిల్‌నాయక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతుడితల్లి రాథోడ్ హేమ్లిబాయి ఫిర్యాదుమేరకు నిందితుడిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సిఐ తెలిపారు.

ప్రాణాన్ని బలితీసుకున్న రోడ్డు అభివృద్ధి పనులు

-ఆర్టీసి బస్సు ఢీకొని యువకుడు మృతి

ఆమనగల్లు, మార్చి 28, ప్రభాతవార్త:
హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారి అభివృద్ధి పనులు ఒక ప్రాణనష్టానికి కారణమయింది. అభివృద్ధి పనుల నేపథ్యంలో డివైడర్‌కు ఒకేదారిలో ఎదురెదురు వాహనాల ప్రయాణం శాపంగా మారి ఆర్టీసి బస్సు రూపంలో బైకర్‌ను మృత్యువు కాటువేసింది. బస్సు బలంగా తాకడంతో యువకుడు అక్కడికక్కడే కన్నుమూసిన విషాదఘటన ఆమనగల్లు పట్టణంలోని మారుతి షోరూం సమీపంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం ఆమనగల్లు మండలం మంగళపల్లిగ్రామ పంచాయతీపరిధిలోని చంద్రాయన్‌బోడు గ్రామానికి చెందిన పల్లభు మాసయ్య, బాలమణి కుమారుడు పల్లభు చరణ్(22) ఆమనగల్లు పట్టణంలో ట్రాక్టర్ మెకానిక్ పనులుచేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. శనివారం మధ్యాహ్నం సమయంలో వృత్తిలో భాగంగా టిఎస్06ఎఫ్‌సి 9640 నెంబర్ బైక్‌పై హైదరాబాద్‌వైపు వెళుతున్నాడు. జాతీయరహదారి 765 రోడ్డు అభివృద్ధి పనులు జరుగుతున్న నేపథ్యంలో అయ్యప్పకొండ వద్ద రోడ్డును మూసివేయగా, వచ్చేపోయే వారికి ఒకేదారిని కేటాయించారు. మహేశ్వరం డిపోకు చెందిన టిజి07యు0088 నెంబర్‌గల ఆర్టీసి బస్సు అక్కడి నుండి డైవర్షన్ తీసుకుని కుడివైపు దారి ఎక్కి కల్వకుర్తి వైపు బయలుదేరింది. ఇదేక్రమంలో మారుతి షోరూం సమీపంలో హైదరాబాద్ వైపు వెళుతున్న చరణ్ ద్విచక్రవాహనాన్ని ఆమనగల్లుకు వస్తున్న ఆర్టీసి బస్సు బలంగా ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న చరణ్ తలకు బలమైనగాయం కావడంతో అక్కడికక్కడే కన్నుమూసాడు. కాగా మాసయ్య బాలమణికి సంతానంలో ఇద్దరు ఆడపిల్లలతోపాటు చరణ్ ఉన్నారు. రోడ్డు ప్రమాదంలో అకాల మరణంచెందిన చరణ్ కుటుంబసభ్యుల రోదనలు అందరినీ కంటతడిపెట్టించాయి. ముగ్గురు సంతానంలో ఒక్కగానొక్క మగసంతానం రోడ్డు ప్రమాదంలో విగతజీవిగా మారడంతో కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. రక్తపుమడుగులో కనిపించిన కొడుకును చూసి తల్లడిల్లిపోతున్న బాధితుల దృశ్యం పలువురునీ కంటతడిపెట్టించింది.

పత్తి గోదాంలో అగ్ని ప్రమాదం

-నిలువ ఉంచిన పత్తి బేళ్లు అగ్నికి ఆహుతి

నందిగామ శివారులో దగ్ధమవుతున్న సిసిఐ గోదాం

నందిగామ, మార్చి 28, ప్రభాతవార్త:
నందిగామ మండల శివారులో శ్రీకృష్ణ సిసిఐ పరిశ్రమ గోదాంలో శనివారం ఉదయం సుమారు 7.30గంటల ప్రాంతంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈయేడాది ఫిబ్రవరిలో పండినపత్తిని నిల్వ ఉంచారు. ప్రమాదంలో 20,800 బేళ్ల దగ్ధమైనట్లు ఇన్స్పెక్టర్ ప్రసాద్ వెల్లడించారు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే రెండు అగ్నిమాపకదళాలతో యుద్ధప్రాతిపదికన మంటలను ఆర్పినట్లు, ప్రమాదంలో పరిశ్రమలో ఉన్నవారికి ఎలాంటి ప్రమాదం జరగలేదని చెప్పారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు, ఎంత ఆస్తినష్టం సంభవించింది అనేవివరాలు తెలియాల్సి ఉంది. ఈ సంఘటనపై ఇన్స్పెక్టర్ ప్రసాద్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

అక్రమంగా డీజిల్ తరలిస్తున్న ట్యాంకర్‌పై కేసు

చెన్‌గోముల్ పోలీస్ స్టేషన్‌లో సీజ్‌చేసిన డీజిల్ ట్యాంకర్

పూడూరు, మార్చి 28, ప్రభాతవార్త:
కర్నాటకనుండి హైద్రాబాద్‌కు అక్రమంగా డీజిల్ తరలిస్తున్న ట్యాంకర్‌పై కేసు నమోదుచేసిన సంఘటన వికారాబాద్‌జిల్లా చెన్‌గోముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చెన్‌గోముల్ ఎస్ఐ భరత్‌కుమార్‌రెడ్డి కథనంప్రకారం, పూడూరు మండలంపరిధిలోని మన్నెగూడలో శనివారం ఉదయం సుమారు 5-30 గంటల ప్రాంతంలో పోలీస్‌సిబ్బందితోకలిసి వాహనాలు తనిఖీచేస్తుండగా, ఎపి15టిసి7692 నెంబరుగల డీజిల్‌ట్యాంకర్ వెళుతోంది. దానిని ఆపి పరిశీలించగా, జి.రాజు అనేవ్యక్తి తక్కువధరకు కర్నాటక నుండి డీజిల్‌ను కొనుగోలు చేసి తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువధరకు అమ్ముతున్నట్లు డ్రైవర్ ఇష్టాపూర్‌కు చెందిన హరిజన అనిల్ వివరించనట్లు తెలిపారు. గణపతిరావు డిటి సివిల్‌సప్లై వికారాబాద్ జిల్లా ఫిర్యాదుమేరకు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

రాజీమార్గాన్ని ఎంచుకుని కేసులు పరిష్కరించుకోవాలి

-జిల్లా న్యాయమూర్తి సిహెచ్ చంద్రకిశోర్

వికారాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:
రాజీమార్గమే రాజమార్గంగా భావించి కక్షిదారులు కేసులు పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయమూర్తి సిహెచ్ చంద్రకిశోర్ తెలిపారు. శనివారం వికారాబాద్ కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అధాలత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవ సెక్రటరీ సీని యర్ సివిల్ న్యాయమూర్తి వెంకటేశ్వర్లు. జూనియర్ సివిల్‌జడ్జి శాంతిలత, జూనియర్ సివిల్ జడ్జి వైష్ణవి, ఎస్పీ స్నేహమెహ్రా, పిపిలు మేరజ్ పెర్వోషు, అన్వేషింగ్, సమీనబేగం, న్యాయవాదులు సంపూర్ణానంద్, నాగరాజు, వెంకట్‌రెడ్డి, టి.వెంకటేష్, రాము, శ్రీనివాస్, వసుందర రాజశేఖర్ పాల్గొన్నారు.

దేవాలయాల వద్ద పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

దూద్‌బౌలిలో పర్యటిస్తున్న బహదూర్‌పుర డిఎంసి అహ్మద్ షఫీల్లాహ్,

చార్మినార్, మార్చి 28 ప్రభాతవార్త : బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో శనివారం బహదూర్‌పుర డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ అహ్మద్ షఫీల్లాహ్ పర్యటించారు. వచ్చే నెల రెండవ తేదీన జరగనున్న శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా దూద్‌బౌలి శ్రీ గణేష్ దేవాలయం, మహారాజ్‌గంజ్ శ్రీ హనుమాన్ మందిరం, కామాటిపురలోని పాతాళ హనుమాన్ మందిరం, మల్లిఖార్జున స్వామి దేవాలయ, ఫత్తేదర్వాజ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, కిషన్ బాగ్ కాళభైరవ్ దేవాలయం, చందూలాల్ బారిదరి, మురళీనగర్‌లలోని శ్రీ హనుమాన్ దేవాలయాల వద్ద మట్టి, చెత్త కుప్పలు లేకుండ తగు చర్యలు తీసుకోవాలని బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ బహదూర్‌పుర డిఎంసి అహ్మద్ షఫీల్లాహ్‌ను కోరారు. బహదూర్‌పుర నియోజకవర్గంలోని అన్ని దేవాలయాలు వద్ద పరిశుభ్రంగా ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటామని డిఎంసి అహ్మద్ షఫీఉల్లాహ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్, శానిటేషన్ సూపర్ వైజర్ శ్రీనివాస్, ఎస్ఎఫ్ఎ శ్రీకాంత్ పాల్గొన్నారు.

సీఎం సార్ మీరే దిక్కు

-గతంలో కేటాయించిన స్థలాలే ఇవ్వాలి

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జెఎన్‌జేహెచ్ఎస్ సభ్యుల విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త: పేట్ బషీరాబాద్, నిజాంపేట్ స్థలాలనే కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ(జెఎన్‌జేహెచ్ఎస్) సభ్యులు విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ సభ్యులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి 16 ఏళ్ల నుంచి తాము పడుతున్న కష్టాలను వివరించారు. హైదరాబాద్‌లో ఉద్యోగ బాధ్యతలు చూస్తున్న జర్నలిస్టులకు నగరానికి సుదూరంగా ఇవ్వడం సరికాదన్నారు. ఇప్పటికే దాదాపు 90 మంది సభ్యులు చనిపోయారని, మరో 200 మందికి పైగా జర్నలిస్టులు వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారని సభ్యులు వాపోయారు. ముఖ్యమంత్రి అపాయింట్ మెంట్ ఇస్తే... 16 ఏళ్ల సొంతింటి సాకారం కోసం తాము పడుతున్న కష్టాలను వివరిస్తామని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ సభ్యులు వేడుకున్నారు. అరకొర జీతాలతో నెట్టుకొస్తున్న వెయ్యిమంది జర్నలిస్టులు. సొంతింటి కల నెరవేరుతుందనే ఆశతో ఎన్నో కష్టాలు పడి 16 ఏళ్ల కిందట ఒక్కొక్కరం 2లక్షల చొప్పున కట్టినట్లు సభ్యులు వెల్లడించారు. అందులో 12.33 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు జమ చేసినట్లు తెలిపారు.

31న ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో భగవాన్ శ్రీ మహావీర్ జన్మదినోత్సవం

ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న శ్రీ జైన్ సేవా సంఘ్ ప్రతినిధులు

సైఫాబాద్, మార్చి 28 ప్రభాతవార్త: జైన్ మతంలోని శ్వేతాంబర దిగంబరలకు అత్యంత ముఖ్యమైన పండువలలో ఒకటైన భగవాన్ మహావీరుని 2625 జన్మదినోత్సవాన్ని ఈ నెల 31వ తేదీన హైదరాబాద్ నగరంలో ఘనంగా నిర్వహిస్తున్నామని శ్రీ జైన్ సేవా సంఘ్ మార్గదర్శక మండల్ ఛైర్మన్ యోగేష్‌కుమార్‌సింగి తెలిపారు. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాలు చేసిన విలేకరుల సమావేశంలో సంఘ్ అధ్యక్షుడు ఉమేష్ బాజీరెచ్చ, ప్రతినిధులు కైలాష్ భండారి, వినోద్‌ముఖాన, విమల్ ముథ, సురేష్ సూరాన తదితరులతో కలిసి ఆయన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. మహావీర్ జయంతి అనేది జైనులు ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద జైన్ పండువ అని చెప్పారు. 31వ తేదీ ఉదయం 10 గంటలకు నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో మహావీర్ జయంతిని అత్యంత వైభవంగా కన్నుల పండువగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, రాష్ట్ర మైనార్టీల కమిషన్ సభ్యులు హిమాన్షు బాప్నా తదితరులు పాల్గొంటారని ఆయన వివరించారు. ఈ సందర్బంగా నగరంలో ఊరేగింపు కూడా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ముత్తూట్ విద్యాదానం శాశ్వతం : లక్ష్మీనారాయణ


విద్యార్థులతో లక్ష్మీనారాయణ

సైఫాబాద్, మార్చి 28 ప్రభాతవార్త: గత 8 సంవత్సరాలుగా ముత్తూట్ సంస్థ విద్యార్థులకు ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్‌లను అందజేయడం అభినందనీయమని రిటైర్డ్ ఐపిఎస్ అధికారి లక్ష్మీనారాయణ చెప్పారు. విద్యాదానం శాశ్వతమని విద్యాదానం పొందిన వారు భవిష్యత్తులో ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. హిమాయత్‌నగర్‌లో శనివారం ముత్తూట్ సంస్థ కార్యాలయంలో 30 మంది పేద విద్యార్థులకు 50 లక్షల స్కాలర్‌షిప్‌లు రాష్ట్ర వ్యాప్తంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినీ, విద్యా ర్థులకు ఆయన గోల్డ్ మెడల్స్, స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల జోనల్ హెడ్ బి.సంపత్, మేనేజర్ లక్ష్మీనారాయణమ్మ, రీజినల్ మేనేజర్ బిందు, రవికిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తన్మయుల్ని చేసిన పౌరాణిక పద్యనాటకములు

పౌరాణిక పద్యనాటకాల నటీనటులను సత్కరిస్తున్న గోపాలకృష్ణమూర్తి, వీరేంద్ర, ప్రసాద్ తదితర అతిథులు

నాంపల్లి, మార్చి 28 ప్రభాతవార్త : ప్రపంచ రంగస్థల దినోత్సవం, శ్రీరామ నవమిలను పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, అలకాపురి సాయిమందిరం సౌజన్యంతో శ్రీ చోడేశ్వర నాట్యకళామండలి సమర్పణలో అద్భుతంగా ప్రదర్శింపబడిన శ్రీరామాంజేయ యుద్ధం; శ్రీకృష్ణరాయబా రము పౌరాణిక పద్యనాటకాలు విచ్చేసిక అశేషప్రేక్షకులను తన్మ యుల్ని చేసి ఆధ్యాత్మికమార్గంలో పయనింపజేశాయి. తాంద్ర సుబ్రహ్మణ్యం రచించిన శ్రీరామాంజనేయయుద్ధం పద్య పౌరాణిక నాటకంలో శ్రీరాముడుగా బి.నారాయణస్వామి, ఆంజనేయుడుగా ఎస్.వెంకటేశ్వర్లు, నారదుడుగా ఎం.రామ్మోహనరావులు; తిరుపతి వెంకటకవుల రచనలో రూపొందిన శ్రీకృష్ణరాయబారం పద్య పౌరాణిక నాటకంలో శ్రీకృష్ణుడుగా రామాచారి, దుర్యోధనుడు నాగేశ్వరరావు, కర్ణుడు మల్లాది వెంకటరమణ, వికర్ణ మూర్తి, విదుర వెంకటసుబ్బారావు, ధృతరాష్ట్రుడు నర్సింగ, భీష్మ వెంకటేశ్వర్లు, ద్రోణ రామ్మోహనరావు, అశ్వద్ధామ శ్రీనివాసరావు, గాంధారిగా సావిత్రిలు తమ తమ పాత్రల్లో అద్భుతంగా నటించి మెప్పించి ఆహుతుల, అతిథుల ప్రశంసలందుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ అతిథులు పొత్తూరి గోపాలకృష్ణమూర్తి, బి.టి.ప్రసాద్, వి.వీరేంద్ర తదితరులు రెండు నాటకాలల్లోని నటీనటులను ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు.

ఆత్మగౌరవ భవనాలను ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలి : మాజీ డిజిపి పూర్ణచందర్‌రావు

సమావేశంలో మాజీడిజిపి పూర్ణచందర్‌రావు, గుండ్లపల్లి శ్రీనుముదిరాజ్, విఠల్, కుండెవెంకటేష్ కురుమ తదితరులు

హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త: బిసిలు అవగాహణతో ముందువచ్చి రాజ్యాధికారం చేపట్టాలని మాజీ డిజిపి పిలుపునిచ్చారు. అల్పసంఖ్యాక కులాల వ్యక్తులు రాజకీయాలను శాసిస్తుంటే అత్యధిక జనాభ ఉన్న బీసీలు పాలితులుగా కొనసాగడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీల ఆత్మగౌరవ పోరాట సమితి అధ్వర్యంలో శనివారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించగా ముదిరాజ్ జేఏసీ కన్వీనర్ గుండ్ల పల్లి శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షత వహించారు. దీనికి పూర్ణచందర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బిసి కులాలన్నింటికి ఒకే ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రభుత్వమే కులసంఘాల ఆత్మగౌరవ భవనాలు కట్టించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో పదవులు పొందేందుకే అల్పసంఖ్యాక కులాల నాయకులు అధిక జనాబా కలిగిన బిసిలకు ఆత్మగౌరవ భవనాలు ఇచ్చారన్న విషయాన్ని విస్మరించారాదన్నారు. ఒకే కులంలో రెండేసి వర్గాలను ఏర్పాటు చేసి తమలో తమకే గొడవలు సృష్టించే విధంగా పావులుకదిపి వారు మాత్రం అధికారం చేపడుతున్నారని ఆరోపించారు. బిసిలు ఐక్యమత్యంతో ముందుకు వచ్చి రాజ్యాధికారం చేపట్టాలని సూచించారు. ఎంబీసీ మాజీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని బీసీ కులాలకు ఒకే ట్రస్టుగా ఏర్పాటు చేసి ఆత్మగౌరవ భవనాలను ప్రభుత్వమే నిర్మించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విఠల్ మాట్లాడుతూ బీసీలు కులానికి ఒకరులాగా కాకుండా ఐఖ్యపోరాటాల ద్వారానే తమ లక్ష్యాలు సాధించుకోవాలన్నారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికను అమలు చేసి ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రముఖ న్యాయవాది అలేఖ్య రాథోడ్ మాట్లాడుతూ పాలకులు ఎస్సీ ఎస్టీలను విడదీసి పబ్బంగడుపుకున్నట్లే బీసీలను సైతం విడదీశారన్నారు. ఎస్సీ ఎస్టీ, బీసీలు సమైఖ్యంగా ఉద్యమించి అగ్రకుల పెత్తందారల నుండి రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సమావేశంలో కురుమ జేఏసీ నేత కుండె వెంకటేష్ కురుమ, లక్ష్మ్మీనారాయణ ముదిరాజ్, శివ ముదిరాజ్, రఘునాథ్, అల్లాదుర్గం సురేష్ ముదిరాజ్, జస్వంత్ నాయి, కుమ్మరి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పురాతన జ్ఞానంతోనే సమర్థవంతమైన నాయకత్వం : ప్రొఫెసర్ సిద్ధార్థ్ సింగ్

నవ నలందా మహావిహార్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సిద్ధార్థ్ సింగ్ ను సత్కరిస్తున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విద్యాసంస్థన సీఈఓ ప్రొఫెసర్ లింబాద్రి

చిక్కడపల్లి మార్చి 28 (ప్రభాతవార్త) : నేటి తరం నాయకులు పురాతన భారతీయ తత్వశాస్త్రం నుంచి స్పూర్తి పొంది, శాంతియుత మార్గంలో పయనించాలని నవ నలందా మహావిహార్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సిద్ధార్థ్ సింగ్ పిలుపునిచ్చారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబే ద్కర్ కళాశాల ఆధ్వర్యంలో "భవిష్యత్ నేతృత్వాన్ని పెం పొందించడం" అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రొఫెసర్ సిద్ధార్థ్ సింగ్ మాట్లాడుతూ రెండో ప్రపంచ యుద్ధం వంటి ఘర్షణల వల్ల కలిగిన నష్టాలను వివరిస్తూ, వర్తమాన ప్రపంచానికి శాంతి ఎంతో అవసరమని ప్రొఫెసర్ సింగ్ పేర్కొన్నారు. మహావీరుడు, బుద్ధుడు మరియు ఉపనిష త్తుల బోధనలను ఉటంకిస్తూ.. ధైర్యం, దాతృత్వం, స్థిరమైన శాంతికి కట్టుబడి ఉండటమే నిజమైన నాయక త్వ లక్షణాలని వివరించారు. విక్రమ్ సారాభాయ్, ఏపీజే అబ్దుల్ కలాం, మన్మోహన్ సింగ్ వంటి మహానుభావుల దూరదృష్టిని, వారి నాయకత్వ పటిమను ఈ సందర్భంగా ప్రస్తావించారు. వివిధ సంస్థల నుంచి హాజరైన సీఈవోలు, డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు అడిగిన సందేహాలకు ప్రొఫెసర్ సింగ్ విశ్లేషణాత్మక సమాధానా లిచ్చారు. భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దడంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కళాశాల చూపుతున్న చొరవను పలు వురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యా సంస్థల

అంబేద్కర్ వర్సిటీ విద్యార్థులకు ఉద్యోగ, నైపుణ్య కోర్సులపై అవగాహన

జూబ్లీహిల్స్, మార్చి 28, ప్రభాతవార్త: డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి కోర్సులు-నైపుణ్యాలపై ఆదివారం అన్ని అధ్యయన కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులకు కార్పోరేట్ సంస్థలలో ఉద్యోగాలు పొందడానికి అవసరమైన నైపుణ్యం అందివ్వడానికి టీసీఎస్ ఆయాన్, వీ హబ్, ఆర్ఏఎస్‌సిఐ, ఎస్ఆర్‌టీఆర్ఐ తదితర సంస్థలతో ప్రత్యేక కోర్సులు ప్రారంభించినట్లు తెలిపారు. డిగ్రీతో పాటు వీటిని అదనంగా ఎంచుకోవాలని, వాటికి సంబంధించి అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. టీసీఎస్ ఆయాన్ వారితో పరిశ్రమకు సంబంధించిన నైపుణ్యాలు, కంప్యూటర్ స్కిల్స్, ఇంగ్లీషు భాషా నైపుణ్యాలు, ఐటీ నైపుణ్యాలు (బీఏ, బీకాం, బీఎస్సీ) మొదటి, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థలకు అవకాశం ఉందన్నారు. అదేవిధంగా రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్ తో ప్రాథమిక కంప్యూటర్ నైపుణ్యాలు, మొబైల్ మరమ్మత్తు, సౌరశక్తి, సీసీ కెమెరాల మేనేజ్మెంట్ తదితర కోర్సులు, మహిళల కోసం బ్యూటీషియన్ కోర్సులు, ఎంబ్రాయిడరీ కోర్సులు ఉన్నాయన్నారు. వీ హబ్ సహకారంతో విద్యార్థినులను మహిళా పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమాలు జంట నగరాలతో పాటు అన్ని అధ్యయన కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని, విద్యార్థులు అవగాహన కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌లో, లేదా సమీపంలోని అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లను సంప్రదించాలని, లేదా 040 23680333/555లో సంప్రదించాలని సూచించారు.

జివిఎన్ రాజుకు కళారత్న పురస్కారం.. త్యాగరాయ గానసభలో ఘన సన్మానం

జి.వి.ఎన్. రాజు ను సత్కరిస్తున్న మాజీ న్యాయమూర్తి జస్టిస్ కాశీ విశ్వేశ్వరరావు

చిక్కడపల్లి మార్చి 28 (ప్రభాతవార్త) : మిమిక్రీ , వెంట్రిలాక్విజం రంగాల్లో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన సీనియర్ కళాకారుడు, మిమిక్రీ ఆర్టిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.వి.ఎన్. రాజుకు అరుదైన గౌరవం దక్కింది. ఉగాది పర్వదినం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మక ఖీకళారత్నఖీ పురస్కారాన్ని అందుకున్న ఆయనను శనివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ఘనంగా సత్కరించారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సభలో జి.వి.ఎన్. రాజు కళా ప్రస్థానాన్ని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ న్యాయమూర్తి జస్టిస్ కాశీ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ, నాలుగు దశాబ్దాలుగా నిరంతరాయంగా కళా సేవలో తరిస్తున్న రాజుకు ఈ అవార్డు దక్కడం సముచితమని పేర్కొన్నారు. ఖీవందే భారత్ఖీ చిత్ర దర్శకులు మల్లం రమేష్ మాట్లాడుతూ, కళాకారులకు జి.వి.ఎన్. రాజు ఒక స్పూర్తి ప్రదాత అని ప్రశంసించారు. గత 40 ఏళ్లుగా మిమిక్రీ, వెంట్రిలాక్విజం ప్రక్రియల్లో విశేష కృషి చేస్తున్న రాజు, దేశవిదేశాల్లో దాదాపు 6 వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చి తెలుగు కళా వైభవాన్ని చాటారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సి.సి.ఆర్.టి లో అతిథి అధ్యాపకులుగా పనిచేస్తూ వేలాది మంది ఉపాధ్యాయులకు పప్పెట్రీ కోర్సులో శిక్షణనివ్వడం ఆయన బహుముఖ ప్రజ్ఞకు నిదర్శనం. తెలుగు విశ్వవిద్యాలయం ద్వారా మరియు వ్యక్తిగతంగా ఎంతో మందికి శిక్షణనిస్తూ, వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా కూడా సేవలందిస్తున్నారు. మిమిక్రీ దిగ్గజం పద్మశ్రీ డాక్టర్ నేరెళ్ళ వేణుమాధవ్ సతీమణి నేరెళ్ళ శోభమ్మ ఒక ప్రకటనలో రాజును ప్రత్యేకంగా అభినందించారు. తన భర్త అడుగుజాడల్లో నడుస్తూ మిమిక్రీ రంగాన్ని ముందుకు తీసుకెళ్తున్న రాజుకు ఈ పురస్కారం రావడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సాంస్కృతిక ప్రముఖులు, కళాకారులు పాల్గొని ఆయనను ఘనంగా సత్కరించారు.

చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకండి : డీఎంసీ జ్యోతి

బౌద్ధనగర్ అండర్ పాస్‌వద్ద చెత్తను తొలగిస్తున్న సిబ్బంది

సికింద్రాబాద్, మార్చి 28 ప్రభాతవార్త: ఖాలీ వాటర్ బాటిల్స్, ఇతర పనికి రాని వస్తువులను ప్లైఓవర్‌లపై పడేయొద్దని జీహెచ్ఎంసీ తార్నాక సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి కోరారు. వాహనదారులు, పాదచారులు ప్లాస్టిక్ వస్తువులు, ఇతర వస్తువులను రోడ్డు ఒవర్ బ్రిడ్జిలపై వేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. శనివారం సర్కిల్ పరిధిలోని ప్లైఓబర్లు, ఫుట్ఓవర్ బ్రిడ్జిలు, రోడ్ అండర్ పాస్‌ల వద్ద ఉన్న చెత్తచెదారం డీఎంసీ ఆధ్వర్యంలో సిబ్బంది తొలగించారు. ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతూ పనికి రాని వస్తువులను ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల పరిసరాలు పాడవడమే కాకుండా ప్రమాదాలకు కారణమవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఈ నాగమణి, ప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో కోటి రామ నామాల రికార్డు

చిక్కడపల్లి మార్చి 28 (ప్రభాతవార్త) : ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో శ్రీరామ నవమి కల్యాణ మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఏఎస్ బి ఎల్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ వేడుకకు నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సీతారాముల కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేడుక లో భాగంగా ప్రముఖ నేపథ్య గాయని సునీత తన మధుర గానంతో భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తారు. అనంతరం ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాలు, రామాయణ ఘట్టాల నాటక ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఒక కోటికి పైగా రామ నామాలను లిఖించి, ఒక అద్భుతమైన రికార్డు సృష్టించే దిశగా భక్తులు ఉత్సా హంగా ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

సాహితీలోకంలో కమలాకర భారతి కృషి అజరామరం

పురస్కారాల స్వీకర్తలతో జయరాములు, ఉదయవర్లు, వెంకటదాసు, కమలాకరశర్మ, కృష్ణక్క, భారతి తదితర అతిథులు

నాంపల్లి, మార్చి 28 ప్రభాతవార్త : కమలాకర ఛారిటబుల్ ట్రస్టు, కమలాకర లలితకళా భారతి సాహిత్య, సామాజిక సాంస్కృతిక, ఆధ్యాత్మిక సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కమలాకర భారతి కమలాకర్ సాహితీలోకంలో చేస్తున్న కృషి అజరామరం అద్భుతమని ప్రముఖులన్నారు. శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయంలో జరిగిన నెలనెలా సాహిత్య పరిమళాలు కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ అతిథులు డా. బ్రాహ్మణపల్లి జయరాములు, టి.ఉదయవర్లు, ఆచార్య సాగి కమలాకరశర్మ, డా. కె.వి. కృష్ణకుమారి, పెద్దూరి వెంకటదాసు, భారతి తదితరులు ప్రముఖ ప్రవచకర్త బ్రహ్మశ్రీ మల్లాది వెంకట రామనాథశర్మ, ఘనాపాటి సందుగుల రాఘ వచార్యులు, సమాజసేవకుడు ఎ.యాదగిరిలను ఘనంగా సత్కరించి శ్రీపరాభవనామ సంవత్సర ఉగాది పురస్కారాలను ప్రదానంచేసి శుభాభినం దనలు తెలిపారు. సభకుముందు ప్రముఖ కవులు, కవయిత్రులు శైలజామిత్ర, డా. జల్లి విద్యాధరరావు, మౌనశ్రీమాలిక్, రఘువీర్‌ప్రతాప్, డా. చీదెళ్ల సీతాలక్ష్మి, రాధాకుసుమ, భానుప్రకాష్, రోహిణి, దశరాధరామయ్య, మహేశ్వరి, శశిబాల, అన్నపూర్ణ, స్వామతి శ్రీపాద తదితరుల ఉగాది, శ్రీరామనవమి కవిసమ్మేళనం ఎంతో ఆసక్తికరంగా జరిగి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.

సిఎం సభకు భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

సిఎంకు పుష్పగుచ్చాలిచ్చి ఆహ్వానిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి.

నార్సింగి, మార్చి 28 ప్రభాతవార్త : మూసీ ప్రాజెక్టులో భాగంగా శనివారం మంచిరేవులలో సీఎం రేవంత్‌రెడ్డి ఓంకారేశ్వరాలయంకు భూమిపూజ చేశారు. ఈ వేడుకకు గండిపేట మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరళి వెళ్లారు. 1400.ఏళ్ల చరిత్ర కలిగిన మచిలేశ్వరాలయంను 8.ఎకరాల్లో రూ.700.కోట్లతో పునర్ నిర్మించే పనులను వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య సీఎం శంఖుస్థాపన చేశారు. ఇంత భారీ ప్రాజెక్టు మంచిరేవులలోని చారిత్రక మచిలేశ్వరాలయంలో జరుగడం మాకు సంతోషంను కలిగిస్తుందని స్థానిక నాయకులు పేర్కొన్నారు. ఈ ఆలయం నిర్మాణం పూర్తి అయితే ఈ ప్రాంతం ఆధ్యాత్మిక కేంద్రంగా పరిఢవిల్లుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డిలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేడుక విజయవంతంగా పూర్తి అయ్యేందుకు స్థానిక కాంగ్రెస్ నాయకులు క్యాతం అశోక్ యాదవ్, లంకల పాపిరెడ్డి, మేకల ప్రవీణ్ యాదవ్ తదితరులు మూడు రోజులుగా కృషి చేశారు. గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్, సహకార సంఘం చైర్మన్ రాందాస్, సీనియర్ నేతలు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, కొండకళ్ల రామ కృష్ణారెడ్డి, జి.వెంకటేష్ యాదవ్, రామేశ్వరం నర్సిహ్మా, పి. కృష్ణారెడ్డి, మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, మాజీ కార్పోరేటర్ సాగర్‌గౌడ్, నాయకులు నవీన్, ఉషారాణి, అమరేందర్‌రెడ్డి, సురేష్‌గౌడ్, ఓంప్రకాశ్‌రెడ్డి, పత్తి శ్రీకాంత్, క్యాతం పాపయ్య యాదవ్, వినోద్, రాము, పొన్న రమేష్, తలారి ప్రేమ్, బి.శ్రీనివాస్ తదితరులు సీఎం సభకు తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

ప్రోటోకాల్ పాటించలేదని పోలీసులతో వాగ్వాదం

నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డితో వాగ్వాదం చేస్తున్న రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్.

- బిసిలు, దళితులను అవమానించారన్న జ్ఞానేశ్వర్ ముదిరాజ్

నార్సింగి, మార్చి 28 ప్రభాతవార్త : గండిపేట మండలం మంచిరేవుల వద్ద శనివారం జరిగిన ఓంకారేశ్వర ఆలయ భూమిపూజ కార్యక్రమంలో పోలీసు అధికారులు ప్రోటోకాల్ పాటించలేదని, బిసి, దళిత జాతికి చెందిన నాయకులను అవమానించారని రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమ నిర్వాహకులు, నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డితో జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రోటోకాల్ విషయంపై వాగ్వాదం చేశారు. పోలీసులు, పలువురు కాంగ్రెస్ నాయకుల తీరుతో బిసి, దళిత నాయకులమంతా తీవ్రంగా బాధపడ్డామన్నారు. ఓవైపు సీఎం రేవంత్‌రెడ్డి సబ్బండ వర్గాల సంక్షేమాభివృద్ధికి పెద్దపీత వేస్తూ, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులను రాజకీయంలో ఎదుగాలని ప్రోత్సహిస్తుంటే పోలీసులు అత్యుత్సాహంతో మమ్మల్ని అవమానించారని జ్ఞానేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి కార్పోరేషన్ చైర్మన్‌గా ఉన్న నాకు ఇతర దళిత నేతలకు కనీసం సీఎంను కలిసే అవకాశం ఇవ్వలేదని, సభా వేదికపైకి వెళ్లేందుకు అనుమతివ్వకుండా సాధారణ గ్యాలరీలో కూర్చోబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక పోలీసు అధికారుల తీరును సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. దశాబ్దాల కాలంగా మేమంతా కాంగ్రెస్ జెండాలు మోస్తూ, ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల చేత ఓట్లు వేయిస్తేనే కాంగ్రెస్ పార్టీ పదేళ్ల తరువాత అధికారంలోకి వచ్చిందని, అలాంటి మమ్మల్ని మా పార్టీ అధికాకంలో ఉండగా, మా సీఎం కార్యక్రమంలోనే అవమానించడం చాలా బాధాకరంగా ఉందని జ్ఞానేశ్వర్ వాపోయారు. మూడు రోజులుగా సీఎం సభను విజయవంతం చేయాలని తామంతా కష్టపడ్డ మమ్మల్ని సభా వేదికపైకి వెళ్లకుండా అడ్డుకొని అవమానించారని మాజీ వైస్ ఎంపిపి పాపిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మా గ్రామంలోని ప్రజలు రాకపోతే సీఎం సభలో కుర్చీలన్నీ ఖాళీగా కనిపించేవని, కష్టపడ్డ వారికి గుర్తింపు దక్కకుండా పోలీసులు చేశారని ఆరోపించారు. ఈ విషయంపై కాంగ్రెస్ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి స్పందిస్తూ ప్రోటోకాల్ విషయంలో కొంత గందరగోళం జరిగిందని, సీనియర్లను సభా వేదికపైకి అనుమతించాలని పోలీసు ఉన్నతాధికారులకు సూచన చేసినా స్పందించలేదని బాధను వ్యక్తం చేశారు.

బంజారాహిల్స్‌లో నటి నమ్రతా, శిరోద్కర్ సందడి


కార్యక్రమంలో పాల్గొన్న నటి నమ్రతా శిరోద్కర్, శ్రీదేవి చౌదరి తదితరులు.

జూబ్లీహిల్స్, మార్చి 28, ప్రభాతవార్త: సినీనటి నమ్రతా శిరోద్కర్ శనివారం జూబ్లీహిల్స్‌లో సందడి చేశారు. బంజారాహిల్స్‌లో క్రియేటివ్ డైరెక్టర్ సాన్యా ధీర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 'దివాని' స్టోర్‌ను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రముక నటి, నిర్మాత శ్రీదేవి చౌదరి, కంటెంట్ క్రియేటర్, ఇన్ఫ్లుయన్సర్ దివ్య బొప్పన, ప్రముక సోషలైట్ 'మేఘా' సుధారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా నమ్రతా శిరోద్కర్ మాట్లాడుతూ నవాబుల వారసత్వం నుంచి ప్రేరణ పొందిన దుస్తులు ఇక్కడ ఎంతో ఆకర్షణీయంగా ఉన్నట్లు తెలిపారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

- జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రత్నయ్య


జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ కమిటీకి సన్మానం

జూబ్లీహిల్స్, మార్చి 28, ప్రభాతవార్త: మల్కాజ్‌గిరి జిల్లా కోర్టులో న్యాయవాదుల సమస్యలతో పాటు కోర్టుల భవన సముదాయం, జూనియర్ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టి. రత్నయ్య తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నూతన కమిటీకి అడ్వకేట్ అజయ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు ప్రసన్నకుమారి, ప్రధాన కార్యదర్శి ఎస్. దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా రత్నయ్య మాట్లాడుతూ ప్రజలకు లీగల్ సమస్యలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎం. హరికృష్ణ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరి బీఎన్. పవన్‌కుమార్‌తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

సంఘ సేవకులు ఠాకూర్ జగత్ సింగ్‌కు నివాళులు

జగత్ సింగ్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న ముత్యాల భాస్కర్ తదితరులు.

కార్వాన్, మార్చి 28 (ప్రభాతవార్త) ప్రముఖ సంఘ సేవకులు, వ్యాపారవేత్త, కార్వాన్ మహంకాళి ఆలయ ఛైర్మెన్ దివంగత ఠాకూర్ జగత్ సింగ్ జయంతి వేడుకలు అయన కుమారులు లఖన్ సింగ్, సంజయ్ సింగ్ లు భక్తి శ్రద్ధలతో అయన చిత్రపటానికి పులా మాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, నివాళులు అర్పించి, పేదలకు మహా అన్న దానం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ కార్వాన్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ముత్యాల భాస్కర్ పాల్గొని అయన చిత్రపటానికి పుల మాల వేసి ఘన నివాళులు ఆర్పించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడు తూ.. ఆయనకు అండగా నిలబడిన కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకునేవాడని, తన దగ్గర ఉండి అన్ని విధాలుగా లబ్ధి పొందిన వారు ఆయనను స్మరించుకొంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘసేవకులు నామని రాజు, దిలీప్ పాల్గొన్నారు.

వీరమనోహర్‌కు రసరంజని యువపురస్కారంతో సత్కరిస్తున్న కొండలరావు, రమణాచారి, మూర్తి, సాయిమాధవ్, జయదేవ, సంస్థ కార్యవర్గ సభ్యులు

ప్రేమించిన యువకుడితో 14 ఏళ్ల బాలిక అదృశ్యం

జూబ్లీహిల్స్, మార్చి 28, ప్రభాతవార్త: ప్రేమించిన యువకుడితో 14 ఏళ్ల బాలిక అదృశ్యమైన సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బోరబండ ప్రాంతానికి చెందిన ఒక బాలిక(14) జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 25లోని ఓ ఇంట్లో కేర్ టేకర్‌గా పని చేస్తున్నది. కొంతకాలంగా అంజు (25) అనే యువకుడి ఆ బాలికతో పరిచయం పెంచుకొన్నాడు. ఈ క్రమంలోనే శనివారం తెల్లవారుజామున పనిచేస్తున్న ఇంటి యజమానురాలి కళ్ళు కప్పి గోడ దూకి వెళ్లింది. బాలిక కనిపించకపోవడంతో యజమానురాలు బాలిక తల్లికి సమాచారం ఇవ్వగా అంజుపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం విక్రయించిన ముగ్గురిపై కేసు నమోదు

జూబ్లీహిల్స్, మార్చి 28, ప్రభాతవార్త: శ్రీరామనవమి సందర్బంగా ప్రభుత్వం ప్రకటించిన డ్రై డేను ఉల్లంఘిస్తూ జూబ్లీహిల్స్ పరిధిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. గురుబ్రహ్మనగర్ ప్రాంతంలో నిర్వహించిన వేర్వేరు తనిఖీల్లో ముగ్గురు వ్యక్తులు పోలీసులకు చిక్కారు. మొదటి ఘటనలో లక్ష్మణ్ కిరాణా షాప్‌లో పాత్లవత్ లక్ష్మణ్ (38) అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకుని 9.72 లీటర్ల మద్యం సీజ్ చేశారు. మరో దాడిలో పత్లావత్ రవి నాయక్ (39), అంఘోత్ కృష్ణ(41)లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 124 మద్యం బాటిళ్లు (22.32 లీటర్లు) స్వాధీనం చేసుకున్నారు. సమీప వైన్ షాపుల నుంచి మద్యం తెచ్చి, లేబుళ్లు తొలగించి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మొత్తం 32 లీటర్లకు పైగా మద్యం పట్టుబడినట్లు తెలిపారు. ఈ ఘటనలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

యువకుడు ఆత్మహత్య..కుళ్లిపోయిన మృతదేహం

అత్తాపూర్ మార్చి28, ప్రభాతవార్త : రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రొఫెసర్ జయశంకర్ కళాశాలోని నిర్మానుష్య ప్రాంతంలో గుర్తు తెలియని యువకుడు చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందిన ఘటన కలకలం రేపింది. స్థానికుల సమాచారం మేరకు ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని వివరాలు సేకరించారు. మృతుడు వయస్సు 40 సంవత్సరాలు ఉంటుందని ఆత్మహత్యకు పాల్పడి చాలా రోజుల అయ్యిందని మృతదేహం కుళ్లిపోయిన ఉందని పేర్కొన్నారు. మృతుడి గుర్తింపు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి, ఇది ఆత్మహత్యా లేదా అనుమానాస్పద మరణమా అనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

గుండెపోటుతో ట్రైనీ శాస్త్రవేత్త మృతి

అత్తాపూర్ మార్చి28, ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నార్మ్‌లో విషాదం చోటుచేసుకుంది. గుండెపోటుతో సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయ్ మృతి చెందాడు. బీహార్ నుండి హైదరాబాద వచ్చిన అనిల్ కుమార్ నార్మ్ లో ట్రైనింగ్ పొందుతున్నాడు. శుక్రవారం రాత్రి అనిల్ కుమార్ భోజనం చేస్తుండగా ఒక్కసారిగా గుండెపోటు రావడంతో అక్కడే కుప్పకూలిపోయాడు. దీంతో వెంటనే ఆస్పత్రికి తరలించిన అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. అయింతే గత ఆదివారం భోజనం చేస్తూ గుండె పోటు తో దామోదర్ రెడ్డి అనే సైన్సిస్ట్ మృతి చెందాడని అది మరిచిపోకనముందే మరో ఘటన జరగడంతో ఉద్యోగులు విషాదంలో మునిగిపోయారు.

బండి సంజయ్‌కి వినతిపత్రం అందిస్తున్న బిఆర్ఎస్ కౌన్సిలర్లు

హుస్నాబాద్ అభివృద్ధికి సహకరించాలి

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను కలిసిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు

హుస్నాబాద్ రూరల్, మార్చి 28, ప్రభాతవార్త : పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు గాదపాక రవీందర్, బొల్లి శ్రీనివాస్ గడిపె సంపత్, వాల సుప్రజనవీన్‌రావు శనివారం కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కరీంనగర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్బంగా హుస్నాబాద్ పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై చర్చించి కేంద్ర ప్రభుత్వ సహకారం అందించాలని కోరారు. ఇందుకు మంత్రి బండి సంజయ్ సమస్యలను పరిశీలించి సాధ్యమైనంత మేరకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం కేంద్ర మంత్రిని బిఆర్ఎస్ కౌన్సిలర్లు శాలువాతో సత్కరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్‌తో పాటు తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనిలో అవకతవకలు.. విచారణ చేయాలి

సముద్రాలలో నిర్మించిన సీసీరోడ్డు దృశ్యం

కోహెడ, మార్చి 29, ప్రభాతవార్త : కోహెడ మండలం పెద్ద సముద్రాల గ్రామంలో ఇటీవల ప్రారంభించిన సీసీ రోడ్డు నిర్మాణంలో అవకతవకలు జరుగుతున్నాయని గ్రామానికి చెందిన ఆరే శ్రీనివాస్ శనివారం హుస్నాబాద్ పంచాయతీరాజ్ డీఈకి ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఎక్కువ భాగంలో రోడ్డును నిర్మించినప్పటికీ, ఒక ఇంటి వద్ద అసలు లైన్‌ను మార్చి కాంపౌండ్‌వాల్ పునాది మీదుగా రోడ్డును పోశారని ఫిర్యాదులో తెలిపారు. ఈ సందర్బంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇది టెక్నికల్ డిజైన్‌కు విరుద్ధంగా ఉండటమే కాకుండా, ఒక వ్యక్తికి అనుకూలంగా పనిచేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. అలాగే రోడ్డును నాణ్యత లేకుండా నాసిరకం ఇసుక (మట్టి), తక్కువ స్థాయి సిమెంట్‌తో నిర్మిస్తున్నారని, కింద సరైన కవరింగ్ లేకుండా పనులు జరుపుతున్నారని పేర్కొన్నారు. దీనివల్ల రోడ్డు త్వరగా దెబ్బతినే అవకాశం ఉండటంతోపాటు ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. గ్రామానికి మంజూరైన సుమారు 24 లక్షల రూపాయల సీసీ రోడ్డు పనుల్లో పూర్తిగా పనిచేయకుండా, సగం మాత్రమే నిర్మించి మిగతా పనిని వదిలివేస్తున్నారని కాంట్రాక్టర్, సర్పంచ్ పాలకవర్గంపై ఆరోపణలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు వెంటనే ఫీల్డ్ ఇన్స్పెక్షన్ నిర్వహించి, సీసీ రోడ్డు పనులపై సమగ్ర విచారణ జరిపి, బిల్ చెల్లింపులను తాత్కాలికంగా నిలిపివేసి, బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు ఆరే శ్రీనివాస్ డిమాండ్‌చేశారు.

క్రికెట్ లీగ్ 2026లో చౌటకుంట జట్టు విజేత

విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

అక్కన్నపేట, మార్చి 29, ప్రభాతవార్త : మండలంలోని అంతకపేటలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లీగ్ 2026లో చౌటకుంట, అంతకపేట జట్లు ఫైనల్‌కు చేరుకున్నాయి. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో చౌటకుంట జట్టు అద్భుతంగా ఆడుతూ విజేతగా నిలిచింది. అంతకపేట జట్టు రన్నరప్‌గా నిలిచింది. విజేత చౌటకుంట జట్టుకు రూ.20,000 నగదు బహుమతిని సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు బానోత్ వెంకటేష్‌నాయక్ అందజేశారు. రన్నరప్ అంతకపేట జట్టుకు రూ.10,000 నగదు బహుమతిని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తిరుపతి నాయక్ అందించారు. ఈ కార్యక్రమంలో రైతు ఆత్మకమిటీ చైర్మన్ జంగంపల్లి ఐలయ్య, ఏఎంసీ చైర్మన్ తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శివయ్యతో పాటు మండల సర్పంచులు సృజన్ కుమార్, జాను నాయక్, ప్రమీల సోమా నాయక్, రాజు నాయక్, చిన్నా నాయక్, ఉప సర్పంచ్ రాజు నాయక్, నర్సిమా నాయక్ తదితరులు పాల్గొన్నారు. క్రీడాకారులను అభినందించి, క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

కుకునూరుపల్లిలో సంత వేలంపాట

వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం

కొండపాక, మార్చి 28, ప్రభాతవార్త : కుకునూరుపల్లిలో నిర్వహించే కూరగాయల మార్కెట్(సంతను) శనివారం సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య అధ్వర్యంలో ఎంపిఒ సిరినేని నరసింహం సమక్షంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గం సభ్యుల ముందు వేలం పాట నిర్వహించారు. వేలం పాటలో పాల్గొన్న దాచారం కనకయ్య అత్యధికంగా వేలంపాట పాడి రూ॥ 2,6200 సంతను దక్కించుకున్నారు. అదే విధంగా గ్రామంలోని ప్రభుత్వ పంక్షన్ హాల్‌కు సైతం వేలం పాట పాడగా దానికి సరైన విధంగా వేలం పాట కొనసాగకపోవడంతో అ వేలం పాటను రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు.

సర్కారు బడులను కాపాడుకోవడం మనందరి బాధ్యత

-మండల విద్యాధికారి సైదులు

జగదేవ్‌పూర్, మార్చి 28 (ప్రభాతవార్త): సర్కారు బడులను సమాజమే కాపాడుకోవడం మనందరి బాధ్యత అని జగదేవ్‌పూర్ మండల విద్యాధికారి సైదులు అన్నారు. శుక్రవారం తిమ్మాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలకు సర్పంచ్ పోసానిపల్లి రాజు ఆధ్వర్యంలో కళింగా బ్రీడింగ్ ఫామ్ అధినేత కొత్త సురేందర్‌రెడ్డి 35 డ్యూయల్ డెస్క్ బెంచీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కొత్త సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ తాను ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నానని, సామాజిక బాధ్యతగా పేద విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలకు డ్యూయల్ డెస్కులు అందజేసినట్లు తెలిపారు. సర్పంచ్ పోసానిపల్లి రాజు మాట్లాడుతూ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతులను కల్పించాలని నిర్ణయించుకొని సురేందర్‌రెడ్డిని అడుగగా వెంటనే స్పందించి బెంచీలను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ధీకొండ శ్రీశైలం, ఉపాధ్యాయులు కిరణ్, సరిత, వర్గల్ ఎంపిపిఎస్ ఉపాధ్యాయుడు మల్లికార్జున్, ఉపసర్పంచ్ నాగరాజు, గ్రామ విద్యా కమిటీ అధ్యక్షులు కొంతం కృష్ణంరాజు, వార్డుసభ్యులు పోసాన్‌పల్లి కిష్టయ్య, నవనీతకుమార్, విశ్రాంత ఉపాధ్యాయులు యాదగిరి, గ్రామస్తులు శ్రీశైలం, కొంతం లక్ష్మయ్య, యాదగిరి, కనకయ్య, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ సర్పంచులపై మంత్రి వివక్ష

సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు భూక్య కృష్ణనాయక్, బిఆర్ఎస్ సర్పంచ్‌లు



మాట్లాడుతున్న సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణనాయక్

అక్కన్నపేట, మార్చి 28, ప్రభాతవార్త

హుస్నాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులపై మంత్రి పొన్నం ప్రభాకర్ వివక్షత చూపుతున్నారని అక్కన్నపేట మండలానికి చెందిన పలువురు సర్పంచులు ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈజీఎస్ పనుల కింద సీసీ రోడ్ల మంజూరు విషయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులు ఉన్న గ్రామాలకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తున్నారని, అక్కన్నపేట మండలంలోని మైసమ్మ వాగుతండా, జనగామ, కట్కూరు, కపూర్ నాయక్ తండా, గోవర్ధనగిరి గ్రామాలకు ఇప్పటివరకు సీసీ రోడ్లు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామాలలోనూ ఈజీఎస్ పనులు కొనసాగుతున్నప్పటికీ అభివృద్ధి పనులు ఇవ్వక పోవడం అన్యాయమని, ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల ఓట్లతో తామూ సర్పంచులుగా ఎన్నికయ్యామని, తమ గ్రామాలకు అభివృద్ధి రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రేగొండ, మల్చేరు తండా గ్రామాలకు సీసీ రోడ్లు మంజూరు చేసి నప్పటికీ బిల్లులు జనరేట్ చేసే విషయంలో అధి కారులు ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. వెంటనే తమ గ్రామాలకూ సీసీ రోడ్లు మంజూరు చేయాలని సర్పంచులు డిమాండ్ చేశారు. అలా చేయకపోతే వెయ్యి మందితో కలిసి హుస్నాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. గ్రామాల అభివృద్ధి విషయంలో రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అన్ని గ్రామాలకు సమానంగా నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు భూక్య కృష్ణ నాయక్ (మైసమ్మ వాగు తండా), జనగామ గ్రామ సర్పంచ్ బొడ్డు ఈశ్వర్, రేగొండ సర్పంచ్ వనేష్, మల్చేరు తండా సర్పంచ్ మహేందర్ నాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సత్కారం చేస్తున్న దృశ్యం

యాదవులు అన్ని రంగాల్లో ముందుకు రావాలి

అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీహరియాదవ్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లా కేంద్రంలోని శ్రీకృష్ణయాదవ ఫంక్షన్ హాల్‌లో అఖిల భారత యాదవ మహాసభ లీగల్ సెల్ అధ్యక్షులు చింతల మల్లేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇటీవల బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందిన యాదవ అడ్వకేట్లను అభినందించి ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్బంగా అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోచబోయిన శ్రీహరియాదవ్ మాట్లాడుతూ యాదవులు అన్నిరంగాల్లో మరింత ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల కాలంలో విద్యా, ఉద్యోగ, రాజకీయరంగాలల్లో యాదవులు రాణిస్తున్నారని తెలిపారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బార్ కౌన్సిల్ ఎన్నికల్లో చలకాని వెంకట్ యాదవ్, గోకుల్ రామారావులు కౌన్సిల్ మెంబర్లుగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక బారాసోసియేషన్‌లో పదుల సంఖ్యలో అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శులుగా, కార్యవర్గ సభ్యులుగా, వివిధ హోదాలలో యాదవులు పెద్దసంఖ్యలో ఎన్నుకోవడం జరిగిందన్నారు. యాదవులు అన్ని రంగాలలో ముందుకు సాగడానికి ఈ విజయాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఈ సందర్బంగా సిద్దిపేట బార్ అసోసియేషన్‌లో నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి వర్దోలు సదానందం యాదవ్, లైబ్రరీ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైన మామిండ్ల రాముయాదవ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎన్నికైన చెవుల రాములుయాదవ్‌లను అభినందించి మెమొంటోలు, పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మామిళ్ల ఐలయ్యయాదవ్, అఖిల భారత యాదవ మహాసభ, ఎంప్లాయిస్ సొసైటీ, యువజన విభాగం ప్రతినిధులు నూనె కుమార్‌యాదవ్, మల్లికార్జున్‌యాదవ్, రాజేశంయాదవ్, అనిల్‌కుమార్ యాదవ్, రాములుయాదవ్, రాజుయాదవ్, చంద్రశేఖర్ యాదవ్, మహేష్‌యాదవ్, తిరుపతియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మీర్జాపూర్‌లో మెగా వైద్య శిబిరం

హుస్నాబాద్ రూరల్, మార్చి 28, ప్రభాతవార్త : హుస్నాబాద్ మండలం మీర్జాపూర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ ప్లాన్‌లో భాగంగా శనివారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌కు చెందిన సూపర్ స్పెషాలిటీ వైద్యులు, మీర్జాపూర్ పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ శిబిరంలో ఆరు రకాల స్పెషాలిటీ వైద్య సేవలను అందించగా, గ్రామ పరిధిలోని సుమారు 180 మంది ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మీర్జాపూర్ గ్రామ సర్పంచ్ వేల్పుల సంపత్ కుమార్, మండల వైద్య అధికారి డా. శ్రీరామ్, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, వాలంటరీ వర్కర్లతో పాటు తదితరులు ఉన్నారు.

పేదలకు వరం సిఎంఆర్ఎఫ్

ఎఎంసి చైర్మన్ విరుపాక శ్రీనివాస్‌రెడ్డి

కొండపాక, మార్చి 28 ప్రభాతవార్త : సిఎంఆర్ఎఫ్ పేదలకు వరమని ఉమ్మడి కొండపాక మండల మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం కుకునూరుపల్లి మండల పరిధిలోని రామచంద్రపూర్ గ్రామానికి చెందిన అనబోయిన వరలక్ష్మికి రూ॥ 57 వేల, కొండ బాల్‌నర్సుకు రూ॥ 55 వేల, మల్లం రజితకు రూ॥ 24 వేల, బండారి రాజుకు రూ॥ 15 వేల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అయన అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్పోరేట్ అసుపత్రుల్లో ఖరీదైన వైద్యం చేయించుకున్నవారిని అప్పుల ఊబిలో కూరుకుపోకుండా కాపాడడనికి సిఎం అర్ఎఫ్‌ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆయన వెంట సంతోష్‌రెడ్డి, రెడ్డమైన రవీందర్, ప్రవీణ్, లక్ష్మణ్ పాల్గొన్నారు. అనంతరం పూరాత రాములవారి కోనేరును సందర్శించారు. కోనేరు పునర్‌నిర్మాణానికి అవసరమైన నిధులను ప్రభుత్వం నుండి మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటనని అయన తెలిపారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన

మర్కుక్, మార్చి 28 (ప్రభాతవార్త):

గ్రామంలో అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా ఇల్లు నిర్మించి ఇస్తామని స్థానిక సర్పంచ్ పత్తి నర్సింలుయాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని దామరకుంట గ్రామంలో రాజబోయిన లక్ష్మి శ్రీశైలం దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసి సర్టిఫికెట్‌ను అందజేశారు. ఈ సందర్బంగా సర్పంచ్ నర్సింలు మాట్లాడుతూ దామరకుంటలో ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరైన ఇళ్లలో కొన్ని ప్రారంభం కాగా మరికొన్ని గృహ ప్రవేశాలు పూర్తయ్యాయని, లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని తెలిపారు. విడతల వారీగా లబ్ధిదారులందరికీ నిధులు మంజూరు అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవి విజయ రమేష్, పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ డిగ్రీ కళాశాలలో ప్లేస్‌మెంట్ డ్రైవ్

నర్సాపూర్, మార్చి 28, ప్రభాతవార్త : నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం, ప్లేస్‌మెంట్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో ఎంఎస్ఎన్ ఫార్మా సంస్థకు సంబంధించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.హుస్సేన్ పర్యవేక్షణలో వైస్ ప్రిన్సిపాల్ సమీరా నజ్నీన్ ఆధ్వర్యంలో జరుగగా ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఔషధ పరిశ్రమలో ఉన్న ఉద్యోగ అవకాశాలు, అవసరమైన నైపుణ్యాలు, కెరీర్ అభివృద్ధి మార్గాలపై సమగ్ర అవగాహన కల్పించారు ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహణలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ బి. శరత్ గారు కీలక పాత్ర పోషించారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ లో అధ్యాపకులు డా. ఆదెప్ప, డా. కె. రమేష్, ఎం.డి. ఖాజా ఆరిఫ్, రవికుమార్ లు పాల్గొని కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించారు. ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా, కనీసం 10 మంది విద్యార్థులు ఎంపికకాబోతున్నారని సంస్థ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా ముగియగా, విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు

వీధిదీపాల ఏర్పాటుకు చర్యలు

గుమ్మడిదల మార్చి 28 ప్రభాతవార్త : గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో నెలకొన్న వీధిదీపాల సమస్య పరిష్కార దిశగా అధికారులు చర్యలు చేపట్టారు. చాలాకాలంగా వీధుల్లో చీకటి కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఉపశమనం కలిగేలా పనులు ప్రారంభించారు. ఈ క్రమంలో 12 విద్యుత్ స్తంభాలకు కొత్తగా వీధి దీపాలను అమర్చేందుకు వైర్లు బిగించే పనులు శనివారం ప్రారంభమయ్యాయి. మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్‌గౌడ్, స్థానిక కౌన్సిలర్ ప్రమీల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. పనులను వారు ప్రత్యక్షంగా పరిశీలిస్తూ, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. స్థానికులు ఈ చర్యపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, సమస్యను త్వరగా పరిష్కరించేందుకు ముందుకొచ్చిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ రవీందర్, కౌన్సిలర్లు కత్తుల రమేష్, సురభి కుమార్ గౌడ్, శ్రీ చూర్ణం చక్రపాణి, నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, సరెడ్డి వెంకట్రాంరెడ్డి, శంకర్, ఆంజనేయులు, ఫయాజ్ పాల్గొన్నారు.

విష్ణు ఉన్నత పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

నర్సాపూర్ మార్చి 28, ప్రభాతవార్త : బివిఆర్ఐటిలోని విష్ణు ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో శనివారం యుకెజి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి వారు సాధించిన విజయాలను, నైపుణ్యాలను గుర్తించి వారిని ప్రోత్సహించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహించి, పాఠశాల వార్షిక నివేదికను నివేదించడం జరిగింది. ఈకార్యక్రమంలో విద్యార్థులు నాటికలు, నృత్యాలు ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు. ప్రతిభ చూపిన చిన్నారులకు అతిథుల, ప్రధానోపాధ్యాయుల సర్టిఫికెట్లు, బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బివిఆర్ఐటి కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్‌దూబె, వైపర్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, మేనేజర్ బాపిరాజు, ఏవో సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నాగజ్యోతి, వైస్ ప్రిన్సిపల్ విశ్వనాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

మర్కుక్, మార్చి 28 (ప్రభాతవార్త): మండల పరిధిలోని వర్దరాజ్‌పూర్ గ్రామానికి చెందిన బేజనమైన లక్ష్మి, సింగం చంద్రయ్య ప్రైవేట్ ఆసుపత్రుల ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను శనివారం మాజీ సర్పంచ్ ప్రవీణ్ లబ్ధిదారులకు అందజేశారు. లక్ష్మికి రూ.13,500, సింగం చంద్రయ్యకు రూ.27వేలు చెక్కులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు స్వామి, జాంగీర్, బిఆర్ఎస్ నాయకులు చంద్రయ్య, బాలమణి, సాయిబాబా, రాజు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

-దేవి రవీందర్, బెండె మధు

గజ్వేల్, మార్చి 28 (ప్రభాతవార్త): గజ్వేల్ నియోజకవర్గంలోని రైతులకు 18 గంటల నిరంతరాయమైన నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని రైతుబంధు సమితి రాష్ట్ర మాజీ కో-ఆర్డినేటర్ దేవి రవీందర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరాలు డిమాండ్ చేశారు. శనివారం గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందించారని తెలిపారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న చోట ఒక రకంగా, అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న చోట మరో రకంగా విద్యుత్ సరఫరా చేస్తున్నారని అన్నారు. హనుమకొండలో 17 గంటలు, హుస్నాబాద్‌లో 18 గంటలు, చొప్పదండిలో 16 గంటల విద్యుత్ సరఫరా చేస్తుంటే గజ్వేల్ నియోజకవర్గంలో 12 గంటలు మాత్రమే సరఫరా చేస్తున్నట్లు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలను, రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో 18 గంటల విద్యుత్ సరఫరా చేయకుంటే రైతులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంగిశెట్టి రవీందర్, కళ్యాణ్‌కార్ నర్సింగరావు, గొడుగు స్వామి, బొగ్గుల సురేష్, గోలి సంతోష్, వెంకటేశం, బాలు తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షులను సన్మానిస్తున్న న్యాయవాదులు

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి

జహీరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త: జహీరాద్ కోర్టు న్యాయవాదుల బార అసోసియేషన్ అధ్యక్షులుగా జి శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికయ్యారు. శనివారం కోర్టులో బార్ అసోసియేషన్ ఎన్నికల్లో జి శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యర్థి ఎం పాండురంగారెడ్డిపై 19 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఎన్నికల్లో 78 మంది ఓటర్లలో 75 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా శ్రీనివాస్‌రెడ్డికి 46 ఓట్లు పొంది అధ్యక్షులుగా, ఉపాధ్యక్ష పదవికి గోపాల్ ముదిరాజ్ 44 ఓట్లు సాధించి ఓట్లు పొంది మాణిక్ పాటిల్‌పై 15 ఓట్ల తేడాతో విజయం సాధించాడు. సంయుక్త కార్యదర్శిగా సోమశేఖర్ 38 ఓట్లు పొంది కార్తిక్‌గౌడ్‌పై ఒక ఓటు మెజార్టీతో విజయం అందుకున్నాడు. కోశాధికారిగా అనూష వి/యం సాధించారు. శ్రీనివాస్‌రెడ్డిని న్యాయవాదులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

గజ్వేల్ టౌన్, మార్చి 28 (ప్రభాతవార్త): గజ్వేల్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన కిరణ్‌సాగర్‌ను శనివారం గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ డాక్టర్ వహీద్, గుంటుకు శ్రీను, షకీల్‌పాషా, జహంగీర్, హసన్, చెప్యాల శేఖర్, కొడకండ్ల బాలు, న్యాయవాదులు పార్థసారధిరాజు, భాస్కర్ పాల్గొన్నారు.

డ్రగ్స్, గంజాయిని యువత దరిచేరనీయొద్దు

-గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ మూల స్వాతిగౌడ్

ప్రోమో రన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

గజ్వేల్, మార్చి 28 (ప్రభాతవార్త): డ్రగ్స్, గంజాయిని యువత దరిచేరనీయవద్దని గజ్వేల్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ మూల స్వాతిగౌడ్ పిలుపునిచ్చారు. గజ్వేల్ రన్నర్స్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 12న ఉదయం 6 గంటలకు చేపట్టనున్న ప్రోమో రన్ పోస్టర్‌ను వారు కోర్టులో ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోజువారీ జీవితంలో వ్యాయామం, యోగా, క్రీడలపై ఆసక్తి పెంచుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అనంతరం గజ్వేల్ రూరల్ సిఐ రవిరాజు, తొగుట సిఐ ఎస్‌కె.లతీఫ్, ఎస్ఐలు అరుణ్, మహిపాల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రఘుపతి, మానస, కృష్ణారెడ్డి, కోర్టు సూపరింటెండెంట్లు జ్యోతినాథ్‌రెడ్డి, హనుమంతరెడ్డి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అష్టకాల కిరణ్ సాగర్‌రావు, ప్రధానకార్యదర్శి కరుణాకర్, న్యాయవాదులు పార్థ సారధిరాజు, హరికృష్ణలు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, నిఖిల్‌రెడ్డి, జంగం రమేష్‌గౌడ్, మధుసూదన్ రెడ్డి, కరుణాకర్, సత్యం, ఆంజనేయులు పాల్గొన్నారు.

నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ఎంపిడివో ఉమాదేవి

గుమ్మడిదల మార్చి 28 ప్రభాతవార్త : గుమ్మడిదల మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని మండలంలోని అభివృద్ధి పనుల పురోగతిపై సమగ్రంగా చర్చించారు. గ్రామాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, స్థానిక సమస్యలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. సమస్యలకు సంబంధించిన నివేదికలను జిల్లాస్థాయిఅధికారులకు పంపినట్లు సమావేశంలో వెల్లడించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎంపిడిఓ ఉమాదేవి, తహసీల్దార్ పరమేశం సూచించారు. విద్యుత్, ఐకేపీ, ఆర్‌డబ్ల్యూఎస్, వైద్య శాఖల మధ్య పరస్పర సహకారం ఉంటేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని వారు పేర్కొన్నారు. అలాగే ఐకేపీ ద్వారా స్వయం సహాయక సంఘాలకు అందుతున్న రుణాలు, శ్రీనిధి ద్వారా లభించే ఆర్థిక సహాయం అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మహిళలకు మరింత ప్రాధాన్యం కల్పించేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. సమావేశంలో ఎంపీఓ దయాకర్ రావు, మండల అధికారులు, సర్పంచ్లు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీలో చేరికలు...

కడువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కొలను బాల్ రెడ్డి

జిన్నారం, మార్చి 28, ప్రభాతవార్త : బొల్లారం డివిజన్ పరిధిలో పలువురు యువకులు బిఆర్ఎస్ పార్టీలో చెరారు. జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీలో నివసిస్తున్న పలువురు యువకులు బొల్లారం మాజీ ఎంపీటీసీ అరూరు రత్నం ఆధ్వర్యంలో మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి తన చేతుల మీదుగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శివ, మున్నా, సర్వన, మని, రాజా, గోపి, మహేష్, వాసు, భరత్, వెంకటేష్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు టీ.సాయి కిరణ్ రెడ్డి, వి.శ్రీకాంత్ యాదవ్, బీరప్ప యాదవ్, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

రాజీమార్గమే రాజమార్గం : న్యాయమూర్తి కవితాదేవి

జహీరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త: రాజీమార్గమే రాజ్యమార్గమని సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటి చైర్మన్ జి కవితా దేవి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి మొహమ్మద్ అబ్దుల్ ఖలీల్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి దాసరి బ్లెస్సీలు అన్నారు. శనివారం పట్టణంలోని కోర్టులో జాతీయ మెగా లోక్‌అదాలత్ సమావేశంలో న్యాయమూర్తులు పాల్గొని కక్షిదారులకు పలు సూచనలు చేశారు. కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకుంటే సమయం ఆదా కావడంతో పాటు డబ్బులు మిగిలిపోతాయన్నారు. కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్, పబ్లిక్ ప్రాసిక్యూటరర్ అరవింద్ కిరణ్ కుమార్, డిఎస్‌పి బి సైదా నాయక్, న్యాయవాదులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.



కేసులుపరిష్కరించి కక్షిదారులకు సర్టిఫికెట్లుఅందచేస్తున్న న్యాయమూర్తి

దొంగల బారినుంచి రైతులను కాపాడాలి

బిజెపి నేతలు కాయిత అరుణ్‌రెడ్డి, కవ్వ వేణుగోపాల్‌రెడ్డి

హుస్నాబాద్ రూరల్, మార్చి 28, ప్రభాతవార్త

పట్టణంతోపాటు పరిసర గ్రామాల్లో ఇటీవల రైతుల మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్ వైర్లు, ఫ్యూజులు దొంగిలిస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని, దీనివల్ల రైతులు వేలాదిరూపాయల నష్టాన్ని చవిచూస్తున్నారని భారతీయ జనతా పార్టీ హుస్నాబాద్ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి కాయిత అరుణ్‌రెడ్డి, భారతీయ కిసాన్ సంఘ్ డివిజన్ ఇన్‌చార్జ్ కవ్వ వేణుగోపాల్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. హుస్నాబాద్‌తో పాటు చుట్టుపక్కల ఉన్న గాంధీ నగర్, పొట్లపల్లి, మడద రాములపల్లి, నాగారం, పోతారం తదితర గ్రామాల్లో కూడా ఇటువంటి చోరీలు ఎక్కువవుతున్నాయని, రైతుల పొలాల్లోని మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం చేసి కాపర్ వైర్లు ఎత్తుకెళ్తున్నారన్నారు. ఈసమస్యను అరికట్టాలంటే గ్రామాల్లో, పట్టణ పరిధిలో సీసీ కెమెరాలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచులు, స్థానిక ప్రజలను భాగస్వామ్యంచేస్తూ గ్రామాల వారీగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే దొంగలను గుర్తించి పట్టుకోవడం సులభమవుతుందన్నారు. గత ప్రభుత్వ కాలంలో సుమారు 80 లక్షల రూపాయలతో హుస్నాబాద్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ, సరైన నిర్వహణ లేకపోవడంతో అవి ప్రస్తుతం పనిచేయకుండా దిష్టిబొమ్మలుగా మారిపోయాయన్నారు. దీనిని ఆసరాగా చేసుకుని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారు రైతుల పొలాలు, బస్టాండ్ ప్రాంతాల్లో దొంగతనాలు చేస్తున్నారని విమర్శించారు. ఇటీవల అనేక మంది రైతుల మోటార్లు, కాపర్ వైర్లు, ఫ్యూజులు దొంగిలించబడటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఒకవైపు పంటలకు గిట్టుబాటు ధరలేక ఇబ్బందులు పడుతున్న రైతులు, మరోవైపు మోటార్ల చోరీవల్ల భారీ నష్టాలు చవిచూస్తున్నారని తెలిపారు. కావున రైతులను దొంగల బారి నుండి కాపాడేందుకు పోలీస్ శాఖ పటిష్ట నిఘా ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాలను పునరుద్ధరించి కొత్తగా కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని పోలీస్ అధికారులను వారు కోరారు.

మాట్లాడుతున్న అరుణ్‌రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి

మూడవవార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

-వైస్‌చైర్మన్ తల్లోజు గీత ఆచారి

సిసిరోడ్డు పనులను ప్రారంభిస్తున్న వైస్‌చైర్మన్ తల్లోజు గీత ఆచారి

ఆమనగల్లు, మార్చి 28, ప్రభాతవార్త:
ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 3వవార్డు నుచ్చుగుట్ట తాండలో ప్రగతికాంతులు నింపి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని స్థానిక కౌన్సిలర్, మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ తల్లోజు గీత ఆచారి అన్నారు. తండా అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని, మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు ఆమె తెలిపారు. తండాలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను శనివారం గీత ఆచారి ప్రారంభించారు. కార్యక్రమంలో జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, మాజీ చైర్మన్ రాంపాల్ నాయక్, కౌన్సిలర్లు సునీతప్రశాంత్‌నాయక్, నిరంజన్‌నాయక్, పార్లమెంట్ బిజెవైఎం కోకన్వీనర్ రవి రాథోడ్, బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు తార్య నాయక్, గిరిజనమోర్చా నాయకులు రఘునాయక్, ఈశ్వర్‌నాయక్, సంతోష్, లక్ష్మణ్, సక్రు, సందీప్ నీరి, నరేందర్, రమేష్, రవి, శ్రీనివాస్, భాస్కర్, జానయ్య, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.

గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం

-సర్పంచి దేవిబాయి దేవిజానాయక్

సిసి రోడ్లు పనులు ప్రారంభిస్తున్న సర్పంచి

కుల్కచర్ల, మార్చి 28, ప్రభాతవార్త:
గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిచేయడమే తమ లక్ష్యమని సర్పంచి దేవిబాయి దేవిజానాయక్ అన్నారు. శనివారం మండలపరిధిలోని చెరువు ముందలి తాండ(కె)లో సిసిరోడ్డు పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచి సరోజనందు, వార్డుసభ్యులు రాజునాయక్, గ్రామ నాయకులు పాండునాయక్, పెంట్యనాయక్, లాల్యానాయక్, గోబిర్యనాయక్, బాషా, జాన్య కిషన్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా బిజెపి ప్రశిక్షణ శిబిరం

సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

ధారూర్, మార్చి 28, ప్రభాతవార్త:
ధారూర్ మండల కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన దీన్‌దయాల్ ఉపాధ్యాయ శిక్షణశిబిరం శనివారం ముగిసింది. మండల అధ్యక్షులు రాజునాయక్ అధ్యక్షతన రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణతరగతులకు పార్టీశ్రేణులనుండి విశేష స్పందన లభించింది. శుక్రవారం సాయంత్రం 6గంటలకు ప్రారంభమైన ఈ శిబిరంలో జిల్లా మాజీ అధ్యక్షులు కె.మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, బూత్‌స్థాయి నుండి జిల్లాస్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు అందరూ శిక్షణతరగతుల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, నరేందర్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, కృష్ణసాయిగౌడ్, పాండు, జగదీశ్వర్, రాజు, సందీప్, శ్రీనివాస్, వివిధ బూత్ అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. శిక్షణముగింపు సందర్భంగా కార్యకర్తల్లో నూతనోత్తేజం కనిపిస్తోందని, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి శ్రమిస్తామని నాయకులు స్పష్టంచేశారు.

వేగవంతంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు

-డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి

సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నేతలు

కుల్కచర్ల, మార్చి 28, ప్రభాతవార్త:
కాంగ్రెస్ ప్రభుతంలోనే గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయని డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు పేర్కొన్నారు. శనివారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో స్థానికనాయకులతో కలిసి సిసిరోడ్డు పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ధనిక రాష్ట్రాన్ని అప్పులకుంపటిలోకి నెట్టారని అన్నారు. పరిగి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకనిధులు తెచ్చి గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచి వార్వల ఆంజిలయ్య, పిఎసిఎస్ మాజీచైర్మన్ మొగులయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వెంకటయ్యగౌడ్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ భరత్‌కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి గోపాల్‌నాయక్, బండవెల్కిచర్ల సర్పంచి శ్రీనివాస్, రాంపూర్ సర్పంచి తిరుపతయ్య, సీనియర్ నాయకులు వెంకటయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహిమాన్వితుడు శ్రీవేంకటేశ్వరస్వామి

-వడ్డీకాసులవాడికి మొక్కు చెల్లించుకున్న దంపతులు

పెద్దేముల్, మార్చి 28, ప్రభాతవార్త:
భక్తులకోరిన కోర్కెలు తీర్చే మహిమాన్వితుడుగా శ్రీవేంకటేశ్వరస్వామి ప్రసిద్ధిగాంచాడు. తాండూరు-వికారాబాద్ మార్గంలోని ఖాంజాపూర్ గుట్ట పై కలియుగదైవం శ్రీవేంకటేశ్వరస్వామి కొలువై ఉండటంతో గుట్ట దినదినాభివృద్ధి చెందుతోంది. కోరినకోర్కెలు తీర్చే స్వామిగా శ్రీవేంకటేశ్వరస్వామి పేరుగాంచడంతో భక్తులు రోజురోజుకు అధికమవుతున్నారు. ప్రతి శనివారం అన్నదానం నిర్వహిస్తుండడంతో స్వామివారి ప్రాంగణం భక్తులతో కోలాహలంగా ఉంటుంది. శ్రీవేంకటేశ్వరస్వామి మహిమాన్వితుడుగా పేరుగాంచిన దానికి ఉదాహరణగా ప్రవళిక రాముచారీ దంపతులు తమ కోరికతీర్చిన వడ్డీకాసులవెంకన్నవ్రతం ఏడువారాలపాటు పూర్తిచేసినందుకు తమ పాప ఆరోగ్యం కుదుటపడిందని వారు సంతోషంగా చెప్పారు. ఆదేవదేవుని సంకల్పంమేరకు ప్రతి శనివారం ఏడువారాల అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించామని వారు సంతోషం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ఆలయ ఫౌండర్ బిచ్చప్ప మాట్లాడుతూ అన్నదానం చేయడంకోసం దాతలు ముందుకురావాలని పిలుపునిచ్చారు.

ఎన్టీఆర్, వైఎస్ఆర్ విగ్రహాల తొలగింపుకు శ్రీకారం

-విగ్రహాలకు భద్రత కరువైంది.
-జయంతి, వర్ధంతులను మరిచిన పెద్దోళ్లు

మహేశ్వరం, మార్చి 28, ప్రభాతవార్త:
పార్టీలు మారితే నాయకులను మరిచిపోతారా అంటే అవును అనే సమాధానాలే వస్తున్నాయి. ఈ సంఘటన మహేశ్వరం నియోజకవర్గంలో చోటు చేసుకుంది. మహేశ్వరం నియోజకవర్గంలో తాను ఫలానాపార్టీవారమంటూ కొందరు, మరికొందరు ఫలానాపార్టీలో ఉనామని చెప్పుకోవడం సర్వసాధారణం. గతంలో మహేశ్వరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా మారిం ది. కాలానుగుణంగా తెలుగుదేశంపార్టీ కంచుకోటను కాంగ్రెస్ కైవసం చేసుకోవడంతో ఇక్కడ రాజకీయాలు మరింత పోటాపోటీగా మారడంతో స్థానికంగా కాంగ్రెస్, తెలుగుదేశంపార్టీ నాయకులు,కార్యకర్తలు పోటాపోటీగా విగ్రహాలు ఏర్పాటుచేయడానికి శ్రీకారం చుట్టారు. కొన్ని గ్రామాల్లో డాక్టర్ అంబేద్కర్, బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహాలు ఏర్పాటు చేయడంలో పోటీపడ్డారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మున్సిపాలిటీలలోని కాలనీల్లో విగ్రహాలు నూటికి నూరుశాతం ఏర్పాటుచేశారు. కొంతమంది రాజకీయ నాయకులు గ్రామాభివృద్ధిని గాలికి వదిలేసి ప్రజలను మభ్యపెడుతూ కొత్తగా గ్రామాల్లో విగ్రహాల ఏర్పాటుకు శ్రీకారంచుట్టారు. మహనీయుల విగ్రహాలతోపాటు స్థానికంగా గతంలో మాజీముఖ్యమంత్రులు స్వర్గీయ ఎన్టీరామారావు, స్వర్గీయ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలను మహేశ్వరం పోలీసు స్టేషన్ సమీపంలోని ప్రధానకూడలి వద్ద ఏర్పాటుచేశారు. కాంగ్రెస్, టిడిపినాయకులు పోటాపోటీగా ఏర్పాటుచేసిన ఈ ఇద్దరు ముఖ్యమంత్రుల విగ్రహాల ఆలనాపాలనా గురించి పట్టించుకొనేవారే కరువయ్యారు. ఎన్టీరామారావు రాముడు, శ్రీకృష్ణుడు, బడుగుబలహీనవర్గాల నాయకుడు అంటూ ఇళ్లలో ఆయన పోటోలు పెట్టుకొని పూజలుచేసి రాజకీయంగా ఎదిగిననాయకులు మహేశ్వరం నియోజకవర్గంలో వందలాదిమంది ఉన్నారు. రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమం రావడంతో తెలుగుదేశం పార్టీ కొంతరాజకీయంగా దెబ్బతినడం రాష్ట్ర విభజన తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో తెలుగుదేశం పార్టీ అంటే జబ్బలుగుద్దుకునే నాయకులు ఒక్కొక్కరు తెలుగుదేశం పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలోకి పోవడంతో టిడిపి ఈప్రాంతంలో ఒక్కసారిగా చతికిలపడి పోవడంతో మాజీ ముఖ్యమంత్రి జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించేవారే కరువయ్యారు. ఒకప్పుడు దేవుడు అని పొగిడిన టిడిపి నాయకులు ఇప్పుడు ఆంధ్రపార్టీ అనేస్థాయికి ఎదిగిపోవడంతోపాటు మాజీముఖ్యమంత్రి విగ్రహాలకు రక్షణలేకుండా పోతుందని పలువురు తెలుగుదేశం పార్టీ అభిమానులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం పరిస్థితి కూడా అంతే. ఆయన విగ్రహాన్ని ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేశారు. ఈ విగ్రహానికి తగిన రోడ్డుభద్రత లేకపోవడంతో పలు సార్లు భారీ వాహనాలు ఢీకొనడంతో వైఎస్ విగ్రహం పాక్షికంగా దెబ్బతింది. ఈ విగ్రహాన్ని గురుంచి కూడా పెద్దగా పట్టించుకోవడానికి ఎవ్వరు ముందుకురావటలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సమయంలో వైఎస్ఆర్ విగ్రహానికి సెంటర్ ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తే కొంతమంది దళితులు అడ్డుతగిలారు. త్వరలో ఈ విగ్రహాలను ఇక్కడినుంచి తొలగించి మరోకస్థలంలో ఏర్పాటుచేస్తారనే ప్రచారం జరుగుతుంది. ఏది ఏమెనా పార్టీలో ఉంటేనే తమ నాయకులు అనడం పార్టీ మారితే ఆ నాయకుల గురించి ఊసెత్తకపోవడం పట్ల స్థానిక నాయకుల ద్వంద్వ వైఖరిని ఎండగడుతున్నారు. ఏదిఏమెనా మనగతాన్ని మరిచి వ్యవహరిస్తే దేవుడు కూడా క్షమించడని పలువురు, ఈ ఇద్దరి ముఖ్యమంత్రుల అభిమానులు కొంతమంది కార్యకర్తలు వాపోతున్నారు.

శ్రీరాముని శోభాయాత్రకు అపూర్వ స్పందన

-శోభయాత్రలో భక్తులను ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన

చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

కొత్తూరు, మార్చి 28, ప్రభాతవార్త:
శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కొత్తూరు మున్సిపాలిటీలో శ్రీరాముని శోభాయాత్ర ఘనంగా నిర్వహించబడింది. పట్టణ వీధులన్నీ భక్తుల జైశ్రీరాం నినాదాలతో మార్మోగి, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ శోభాయాత్రలో అందంగా అలంకరించిన శ్రీరాముని విగ్రహాన్ని ఊరేగిస్తూ భక్తులు భారీగా పాల్గొన్నారు. సంప్రదాయ వేషధారణలో చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకుడు దేవేందర్‌ముదిరాజ్, సిఐ నర్సయ్య, బిజెపి మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగరాజుచారి హాజరై వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. వారు భక్తులతోకలిసి శ్రీరాముని శోభాయాత్రలో పాల్గొన్నారు. అనంతరం శోభాయాత్రలో నృత్యంచేసిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, నాయకులు మాసుల రామకృష్ణ, మాసుల లక్ష్మయ్య, పెద్దిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, కటికే జాంగిర్, వెంకటేష్‌ముదిరాజ్, వేణుగోపాల్‌చారి, వడ్ల విష్ణు, బ్యాంకు సురేష్, చింత సాయితేజేశ్వర్, బాలు, అరవింద్ మిర్జా తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నేతలు

మేడ్చల్, మార్చి 28, ప్రభాతవార్త:
మేడ్చల్ డివిజన్ పరిధిలోని రాయిలాపూర్ గ్రామంలో అమృత నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి పాల్గొని ఇంటి లబ్ధిదారులను సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ చీర్ల రమేష్, మాజీసర్పంచి సురేందర్‌ముదిరాజ్, నాయకులు భూపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రమణరెడ్డి, సత్తిరెడ్డి, మహేష్, నరేందర్, రవి, భాస్కర్‌రెడ్డి, మాధవ రెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

జిల్లెడు చౌదరిగూడ, మార్చి 28, ప్రభాతవార్త:
జిల్లెడు చౌదరిగూడ మండలంలో ఆదివారం విద్యుత్‌సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నర్సింహులు శనివారం ఒకప్రకటనలో తెలిపారు. మండలంలోని తుమ్మలపల్లి, చౌదరిగూడ, వీరన్నపేట సబ్‌స్టేషన్ పరిధిలోగల రైతులు, ఇంటి యజమానులు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు. విద్యుత్‌లైన్‌ల వద్ద చెట్లునరికే పనులు జరుగుతున్నందున విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన వివరించారు. ఉదయం 8:30గంటలనుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నర్సింహులు తెలిపారు.

లోక్ అదాలత్‌లో 153 కేసులకు పరిష్కారం

లోక్ అదాలత్ నిర్వహిస్తున్న జడ్జి కాటం స్వరూప

ఆమనగల్లు, మార్చి 28, ప్రభాతవార్త:
ఆమనగల్లు ప్రాథమిక న్యాయస్థానంలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో పలుకేసులకు విముక్తిలభించింది. శనివారం కోర్టుహాల్‌లో న్యాయమూర్తి కాటం స్వరూప అధ్యక్షతన అధాలత్ జరిగింది. 153 సివిల్, క్రిమినల్ సంబంధించిన కేసులకు రాజీమార్గం ద్వారా విముక్తికల్పించారు. లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని కేసులనుండి విముక్తిపొందాలని ఈసందర్భంగా ఆమె అన్నారు. కార్యక్రమంలో ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకార్ యాదిలాల్, కోర్టు సూపరింటెండెంట్ మురళీధర్. పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్తీక్, సంయుక్త కార్యదర్శి విజయకుమార్‌గౌడ్, కోశాధికారి కొప్పు కృష్ణ, గ్రంథాలయ కార్యదర్శి మల్లేష్, క్రీడా కార్యదర్శి శేఖర్, సీనియర్ న్యాయవాది లక్ష్మణశర్మ, గణేష్‌గౌడ్, సంతోష్, దేవేందర్, సర్దార్‌నాయక్, మల్లేష్, శేఖర్, బీక్యానాయక్, ప్రభునాయక్, శ్రీనివాస్, మహేశ్వర్, శివశంకర్, రమేష్, మహేష్, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.

మహేశ్వరంలో అక్షరయజ్ఞం

అమ్మకు అక్షరమాల పరీక్షలు..
1762 మంది మహిళలు హాజరు..
-ఎపిఎం సంతోష్‌కుమార్

మహేశ్వరం, మార్చి 28, ప్రభాతవార్త:
మహేశ్వరం మండలంలో నిరక్షరాస్యతను పారదోలే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో నేడు 29న భారీ ఎత్తున వయోజన విద్యా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని మండల ఎపిఎం సంతోష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా సంఘాల్లోని నిరక్షరాస్యులైన మహిళాసభ్యుల కోసం అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో భాగంగా ఈ పరీక్షలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. రంగారెడ్డి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఉన్నతాధికారుల ఆదేశం మేరకు (అండర్ స్టాండింగ్ ఆఫ్ లైఫ్‌లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ), (న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం) పథకాల ద్వారా ఈకార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. మండలంలోని సుమారు 1762మంది మహిళలు పరీక్షకు హాజరై తమ అక్షరజ్ఞానాన్ని నిరూపించుకోనున్నట్లు ఆయన వివరించారు. పరీక్షల నిర్వహణ కోసం మండలవ్యాప్తంగా 26పరీక్షాకేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. పరీక్షల పర్యవేక్షణ కోసం 26 మంది ఇన్విజిలేటర్లను వివోఏలను నియమించడం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు గ్రామస్థాయికి అవసరమైన ప్రశ్నాపత్రాలు రిజిస్ట్రేషన్ ఫారాలు, అటెండెన్స్ షీట్లు, పెన్నులు, సర్టిఫికెట్లను పంపిణీచేసినట్లు ఆయన తెలిపారు. నేడు ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ పరీక్షలు కొనసాగుతాయని తెలిపారు. ఈ పరీక్షల ప్రక్రియ మొత్తాన్ని ఎంఈఓ, ఎంపిడివో పరీక్షలకేంద్రాలను పరిశీలించి స్వయంగా పర్యవేక్షిస్తారని ఆయన పేర్కొన్నారు. 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వయసు కలిగిన మహిళలు ఈ పరీక్షను రాయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ పరీక్ష పాసైనవారు ఓపెన్‌టెన్త్ రాసుకోవడానికి అర్హులు అవుతారని తెలిపారు.

ఉచిత హోమియో వైద్యశిబిరం

యాచారం, మార్చి 28, ప్రభాతవార్త:
యాచారం మండలం నక్కర్తమేడిపల్లి గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు పిఆర్‌జి ఫౌండేషన్ అధ్యక్షులు ప్రొద్దుటూరి రవీందర్‌గుప్త తెలిపారు. మహదేవ్ హోమియో క్లినిక్ డా.రాధిక బిహెచ్‌ఎంఎస్, ఎండి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈవైద్యశిబిరంలో నిపుణులు బిపి, షుగర్ పరీక్షలు జరుపనున్నట్లు, బిపి, షుగర్‌వ్యాధికి పరీక్షలు, జనరల్ చెకప్ చేస్తారన్నారు. అవసరమైనవారికి సరిపడా మందులు ఇస్తారన్నారు. ఉదయం 9నుంచి 1గంటల వరకు నిర్వహించే ఈ శిబిరంలో పరీక్షలకు వచ్చే వారు పాత మందుల చీటీ, టెస్ట్ రిపోర్టులు ఉంటే వైద్యులకు చూపించేందుకు తీసుకురావాలని వారు సూచించారు.

వేతనం తక్కువ.. వెట్టిచాకిరీ ఎక్కువ...

-తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం బికెఎంయు
జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య

సమావేశంలో మాట్లాడుతున్న బుద్దుల జంగయ్య

జిల్లెడు చౌదరిగూడ, మార్చి 28, ప్రభాతవార్త:
ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనం తక్కువ చెల్లించి వెట్టిచాకిరి ఎక్కువగా చేయిస్తుందని వ్యవసాయ కార్మికసంఘం బికెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య అన్నారు. శనివారం జిల్లెడుచౌదరిగూడ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో మధ్యాహ్నం భోజన కార్మికుల సమావేశం ఎఐటియుసి మండల గౌరవ అధ్యక్షులు జిల్లెల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా బుద్ధుల జంగయ్య మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు ప్రభుత్వాలకు పట్టడంలేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. మధ్యాహ్నం భోజన కార్మికులకు నెలకు రూ.3వేలు వేతనమిస్తూ పనిచేయించుకుంటున్నారంటే వారితో వెట్టిచాకిరి చేయించుకోవడమే అవుతుందని ఆయన విమర్శించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిమిత్తం ఒక్కోవిద్యార్థికి ఆరురూపాయలు చొప్పున కేటాయించింది ప్రభుత్వం. అలాగే ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఒక్కోవిద్యార్థికి తొమ్మిది రూపాయలు కేటాయించింది. 6,9 రూపాయలతో ఏమి కొని తెచ్చి వండిపెట్టాలని ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. నిత్యావసరవస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి కొనలేని, తినలేని స్థితిలో ప్రజానీకం కొట్టుమిట్టాడుతుంటే మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులుచేసి పిల్లలకు పొట్ట మాడ్చకుండా అన్నం పెడుతున్నారని అన్నారు. నెల నెలకు బిల్లులు వచ్చే పరిస్థితి కూడా లేదని ఆయన పేర్కొన్నారు. గురుకుల పాఠశాలలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణ మోడల్ స్కూల్స్ అని పేర్లు పెట్టి ఏవేవో అభివృద్ధి చేస్తున్నామని ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రాథమిక ఉన్నత పాఠశాలలపై దృష్టిపెట్టి కనీస వసతులు కల్పించి పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలన్నిటిని కూడా పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపారు. లేనియెడల దఫదఫాలుగా ఉద్యమించాల్సి ఉంటుందని దానికి ప్రభుత్వమే బాధ్యతవహించాలని ఆయన హెచ్చరించారు. ఈసందర్భంగా నూతనకమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఎండి చోటమియా, ఉపాధ్యక్షులుగా రాధాలక్ష్మి, ప్రధానకార్యదర్శిగా శేఖర్‌గౌడ్, సహాయ కార్యదర్శిగా మహేశ్వరి, రవి, కోశాధికారిగా శివంఈశ్వరి, కమిటీసభ్యులుగా మరో 10మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎఐటియుసి నాయకులు ఎండి షబ్బీర్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కు అందజేసిన సర్పంచి

తలకొండపల్లి, మార్చి 28, ప్రభాతవార్త:
నిరుపేదలకు సిఎం సహాయనిధి చెక్కులు ఎంతో ఉపయోగంగా ఉన్నాయని లింగరావుపల్లి సర్పంచి కాసు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామానికి చెందిన పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డికి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కును ఆయన చేతులమీదుగా అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది నిరుపేదలకు ఎక్కువ వైద్యఖర్చులు అయిన పేదవారికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో ఎంతోమందికి సిఎం రిలీఫ్‌ఫండ్ అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచి కాసు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జగన్మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఎలమందరెడ్డి, వెంకట్రెడ్డి, సందీప్‌రెడ్డి, పోతిరెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరి

-పశు వైద్యాధికారిణి డాక్టర్ గీత.

మోమిన్‌పేట్, మార్చి 28, ప్రభాతవార్త:
మండలంలోని పశుకాపరులు తమ పశువులకు తప్పనిసరి గాలికుంటు నివారణ టీకాలు వేయించుకోవాలని డాక్టర్ గీత కోరారు. శనివారం మోమిన్‌పేట్ మండలకేంద్రంలోని అమ్రాదికలాన్, రాంనాథ్‌గుడుపల్లి గ్రామాలలో పశువులకు ఉచిత గాలికుంటునివారణ టీకాలువేశారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల సర్పంచులు శంకరప్ప, బసవేశ్వర్, పశువైద్య సిబ్బంది, గోపాలమిత్రలు, పంచాయతీ కార్యదర్శులు, పశువుల కాపరులు తదితరులు పాల్గొన్నారు.

మత్తులో వాహనం నడిపితే మరణమే

-డిసిపి నారాయణరెడ్డి

ఇబ్రహీంపట్నం, మార్చి 28, ప్రభాతవార్త:
క్షణికానందం కోసం మద్యంసేవించి వాహనాలునడిపి నిండు ప్రాణాలను బలితీసుకోవద్దని డిసిపి సత్యనారాయణరెడ్డి హితవు పలికారు. శనివారం నిర్వహించిన అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వ్యక్తులతో ప్రత్యేకంగా సమావేశమై, వారికి రోడ్డు భద్రతపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డిసిపి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.. ఒకరి నిర్లక్ష్యం రెండుకుటుంబాలను రోడ్డునపడేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రమాదాల వల్ల కలిగే శారీరక, ఆర్థిక ఇబ్బందులను కళ్లకుకట్టేందుకు రోడ్డుప్రమాద బాధితులను ఈ సమావేశానికి రప్పించి, వారిచేత అనుభవాలను చెప్పించారు. కార్యక్రమంలో ఎసిపి రాజు, ఇబ్రహీంపట్నం సిఐ మహేందర్‌రెడ్డి, ఫార్మసిటీ సిఐ సత్యనారాయణ తదితరులున్నారు.

లోక్ అదాలత్‌లో 197 కేసుల పరిష్కారం..
అనంతరం జరిగిన న్యాయసేవా అధికార సంస్థ కార్యక్రమంలో భాగంగా పెండింగ్ కేసుల పరిష్కారంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా శనివారం ఒక్కరోజే 77 క్రిమినల్ కేసులు, 120 పెట్టీ కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించినట్లు అధికారులు వెల్లడించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని డిసిపి హెచ్చరించారు.

ఫార్మాసిటీ జిఓని రద్దుచెయ్యాలి

దీక్షలో పాల్గొన్న వ్యసాయం కార్మిక సంఘం నాయకులు

యాచారం, మార్చి 28, ప్రభాతవార్త:
ఫార్మాసిటీని రద్దుచేసామని రాష్ట్రప్రభుత్వం ప్రకటించినా దానికి సంబంధించిన జిఓను రద్దుచేయలేదని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. యాచారం మండలపరిధిలోని కొరిమిద్య అనుబంధ గ్రామైన మర్లకుంట తండాలో గ్రీన్‌ఫీల్డ్ రోడ్ బాధితుల సమస్యలపై రైతుల దీక్షకు మద్దతుగా తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘం ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతుల భూములను కుడా ఆన్లైన్లో ఎక్కించలేదు. ఫార్మాసిటీ కోసం చేసిన భూసేకరణ చెల్లదని రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇచ్చినా, మధ్యంతర తీర్పు చెప్పిన తర్వాత కూడా రైతుల భూములను ఆన్లైన్ రికార్డులో ఎక్కించకుండా, రైతుల పేర్లను అసైన్డ్ భూముల రికార్డుల్లోనుంచి తీసివేసి తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌లో చేర్చారని పేర్కొన్నారు. 44 కిలోమీటర్ల గ్రీన్ ఫీల్డ్ రహదారి, ఫ్యూచర్‌సిటీ నిర్మాణంకోసం భూసేకరణకు వ్యతిరేకంగా 12రోజుల నుంచి గిరిజన రైతులు రంగారెడ్డి జిల్లా యాచారం మండలం కుర్మిద్ద గ్రామపంచాయతీ పరిధిలోని మర్లకుంట తండాలో నిరాహారదీక్షలు కొనసాగిస్తున్నారు. యాచారం మండలం కురమిద్ద, తాటిపర్తి, నానాక్‌నగర్, మేడిపల్లి రైతుల భూములను ఆన్లైన్లో ఎక్కించి గిరిజన రైతులకు, ఫార్మా భూసేకరణ బాధితరైతులకి న్యాయంచేయాలని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ఉపాధ్యక్షులు ఎం.ప్రభులింగం, రంగారెడ్డి జిల్లా రైతుసంఘం అధ్యక్షులు కె.మాధవరెడ్డి డిమాండ్‌చేశారు.

పాలిసెట్ ప్రవేశపరీక్ష దరఖాస్తులు ప్రారంభం

మేడ్చల్, మార్చి 28, ప్రభాతవార్త:
మేడ్చల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్ 2026 ప్రవేశ దరఖాస్తులు ప్రారంభమయ్యాయని ఆ కళాశాల ప్రిన్సిపల్ అరుంధతి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించవచ్చని, దరఖాస్తు రుసుము ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.250కాగా, ఇతర అభ్యర్థులకు రూ.500గా నిర్ణయించబడిందని తెలిపారు. ఏప్రిల్ 22వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, మే 13న పరీక్ష ఉంటుదని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని కోవాలని, ఇతర వివరాల కోసం 8019571962, 9966366333 నంబర్లలో సంప్రతించాలని కోరారు.

యువత క్రీడల్లో రాణించాలి

-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల, మార్చి 28, ప్రభాతవార్త:
గ్రామీణ ప్రాంత యువకులు క్రీడల్లో రాణించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శనివారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దామరగిద్ద వార్డులో నిర్వహించిన 7వ జిల్లాస్థాయి ఓపెన్‌టుఆల్ వాలీబాల్ టోర్నమెంట్-2026ను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో జిల్లాస్థాయి టోర్నమెంట్‌ను నిర్వహించడం వలన ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వస్తారన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమతవెంకట్‌రెడ్డి, వైస్‌చైర్మన్ రాముగౌడ్, కౌన్సిలర్‌లు తాళ్లపల్లి నర్సింలు, బండారు శైలజఆగిరెడ్డి, సహకార సంఘం మాజీచైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, దామరగిద్ద మాజీసర్పంచి మధుసూదన్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

సిఎం బెదిరింపులకు పట్లోళ్ల కుటుంబం భయపడదు

-బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు పటోళ్ల కార్తీక్‌రెడ్డి

చేవెళ్ల, మార్చి 28, ప్రభాతవార్త:
సిఎం రేవంత్‌రెడ్డి బెదిరింపులకు పట్లోళ్ల కుటుంబం భయపడదని, అధికారం ఉందని బెదిరింపులకు ఎవరూ భయపడరని బిఆర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు పటోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్, బిఆర్ఎస్వి సంఘం నాయకులతో శనివారం తెలంగాణభవనంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పటోళ్ల కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ పేదల ఇళ్లను తీసుకుని మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును నిర్మాణం చేస్తామంటే ఒప్పుకునేది లేదన్నారు. మూసీప్రాజెక్టు విషయంలో పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పాలకులు అనేవారికి స్పష్టమైన ఆలోచన విధానం ఉండాలని, సిఎంతోపాటు కాంగ్రెస్‌మంత్రులకు ప్రగతి విషయంలో ఎలాంటి ప్రణాళికలు లేవన్నారు. ఈవిషయంలో ఎంతటి పోరాటానికైనా బిఆర్ఎస్‌తోపాటు తమ విద్యార్థివిభాగం సిద్ధమవుతుందన్నారు.